RNI. TGTEL/25/A1665

నిత్యం నిఘా
తెలుగు దినపత్రిక

www.nityamnigha.com

RNI. TGTEL/25/A1665

నిత్యం నిఘా
తెలుగు దినపత్రిక

NITYAM NIGHA TELUGU DAILY

మూసివేయలేని కన్ను - నిత్యం నిఘా

Published From : Warangal

Circulated at : Telangana All Districts

బూర నగేష్ గౌడ్
ఎడిటర్

మండలాలవారీగా
విలేకరులు కావలెను
సీనియర్లకు ప్రాధాన్యత
ఐడి కార్డు, ట్యాగ్, లోగో, వెహికల్ స్టిక్కర్స్ ఇవ్వబడును
ఆసక్తి, అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు
94419 74025
మూసివేయలేని కన్ను - నిత్యం నిఘా



వరంగల్ | సంపుటి 2 | సంచిక 79 | ఎడిటర్ - బూర నగేష్ గౌడ్ | ఆదివారం | 20.09.2026 | పేజీలు : 8



భారత యువత సత్తాకు
స్టార్టప్‌లే నిదర్శనం
- ప్రధాని మోదీ

- 20వ రోజ్‌గార్ మేళాలో 51,000 మందికి పైగా నియామక పత్రాల పంపిణీ
- భారత్ ప్రపంచంలో మూడో అతిపెద్ద స్టార్టప్ వ్యవస్థగా అవతరణ
- చిన్న నగరాల్లోనూ స్టార్టప్‌లు వస్తుండటం శుభపరిణామం అన్న ప్రధాని
- రూ. లక్ష కోట్లతో ప్రధాన మంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన ప్రారంభం
- కొత్తగా చేరిన ఉద్యోగులకు నిరంతర అభ్యాసంపై ప్రధాని మోదీ సూచన

నిత్యం నిఘా, న్యూ ఢిల్లీ : దేశ యువత సామర్థ్యానికి, వారి సత్తాకు దేశంలోని స్టార్టప్ పర్యావరణ వ్యవస్థే ఒక గొప్ప ఉదాహరణ అని ప్రధానమంత్రి మోదీ అన్నారు. ఒకప్పుడు కేవలం పెద్ద నగరాలకే పరిమితమైన స్టార్టప్‌ల కథ ఇప్పుడు చిన్న పట్టణాలకు, నగరాలకు కూడా విస్తరించిందని ఆయన పేర్కొన్నారు. 20వ రోజ్‌గార్ మేళా సందర్భంగా శనివారం ఆయన వివిధ ప్రభుత్వ సంస్థలకు కొత్తగా ఎంపికైన యువతను ఉద్దేశించి ప్రసంగించారు...

మిగతా 2వ పేజీ లో..

వరంగల్ ఎయిర్‌పోర్టుకు మంచి పేరు సూచించండి
- ప్రజలను కోరిన సీఎం రేవంత్ రెడ్డి

- ప్రాజెక్టును పదేళ్లుగా బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని విమర్శ
- భూసేకరణ కోసం రూ. 295 కోట్లు కేటాయించి, ఏఏఐకి భూమి అప్పగింత
- మూడు ప్యాకేజీలుగా పనులు, డిసెంబర్‌లో శంకుస్థాపన చేసేందుకు ప్రణాళిక



నిత్యం నిఘా, హైదరాబాద్ : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన వరంగల్ (మామునూరు) విమానాశ్రయానికి సముచితమైన పేరును సూచించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలను కోరారు. ఈ మేరకు ఆయన శనివారం సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా ఒక పోస్ట్ చేశారు. దశాబ్దాలుగా పెండింగులో ఉన్న ఈ ప్రాజెక్టును తమ ప్రజా ప్రభుత్వం సాకారం చేస్తోందని ఆయన పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లపాటు విలాసవంతమైన ఫామ్‌హౌస్‌లు, కుటుంబ ప్రయోజనాలపైనే ....

మిగతా 2 వ పేజీ లో..

అండమాన్‌లో అల్పపీడనం..
మంగళవారం నాటికి తీవ్ర వాయుగుండం

- ఉత్తర అండమాన్ సముద్రంలో ఏర్పడిన అల్పపీడనం
- వాయుగుండంగా బలపడి ఉత్తరాంధ్ర తీరం వైపు పయనం
- సోమవారం నుంచి కోస్తాంధ్రలో భారీ వర్షాలు కురిసే అవకాశం
- తీరం వెంబడి బలమైన ఈదురు గాలులు వీస్తాయని హెచ్చరిక



ఇది ప్రకృతి తెచ్చిన కరవు కాదు,
ముమ్మాటికీ కాంగ్రెస్ మార్క్ కరవు : హరీశ్‌రావు

- శ్రీశైలం నుంచి 84 టీఎంసీలు వాడామన్నది పచ్చి అబద్ధం
- గత మూడేళ్లలో ఏపీ 718, తెలంగాణ 216 టీఎంసీలే వాడిందన్న హరీశ్ రావు
- రాష్ట్ర చరిత్రలోనే ఈ ఏడాది అత్యల్పంగా కృష్ణా జలాల వినియోగం
- నీళ్లు, మోటార్లు ఉన్నా ప్రభుత్వం వాడుకోలేకపోయిందని విమర్శ



వంటగ్యాస్ సబ్సిడీకి బయోమెట్రిక్ తప్పనిసరి..
అక్టోబర్ 1 నుంచి కొత్త రూల్!

- వంటగ్యాస్ సబ్సిడీకి బయోమెట్రిక్ ఆధార్ ప్రామాణీకరణ తప్పనిసరి
- 2026 అక్టోబర్ 1 నుంచి కొత్త నిబంధన అమల్లోకి రానుంది
- బయోమెట్రిక్ పూర్తి చేయని వారికి మార్కెట్ ధరకే సిలిండర్ సరఫరా



జన్వాడ ఫాంహౌస్..
నాలాపై కట్టిన అక్రమ నిర్మాణమే : కాంగ్రెస్ ఎంపీలు



జన్వాడ ఫాంహౌస్ ను పరిశీలించిన కాంగ్రెస్ ఎంపీలు

ఈ ఫాంహౌస్ నిర్మాణానికి అనుమతులు లేవన్న ఎంపీ చామల

అసలు యజమాని ఎవరనే దానిపై అనుమానాలు ఉన్నాయని వ్యాఖ్య

నిత్యం నిఘా, హైదరాబాద్ : రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలం జన్వాడలోని వివాదాస్పద ఫాంహౌస్‌ను (కేటీఆర్ ఫాంహౌస్ గా ఆరోపణలు) కాంగ్రెస్ పార్టీకి చెందిన పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యుల బృందం ఈరోజు నేరుగా పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. బీఆర్ఎస్ కార్యకర్తలు నిరసనకు దిగి కాంగ్రెస్ బృందాన్ని అడ్డుకునేందుకు ప్రయత్నించడంతో పోలీసులు రంగంలోకి దిగి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. ఈ పరిశీలన అనంతరం మాట్లాడిన నాగర్ కర్నూలు ఎంపీ మల్లు రవి, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి...

2

అనర్హత తీర్పుపై.. సుప్రీంకోర్టును ఆశ్రయించిన దానం నాగేందర్

- హైకోర్టు తీర్పుపై సుప్రీంకోర్టును ఆశ్రయించిన దానం నాగేందర్
- తన అనర్హతను సవాల్ చేస్తూ స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు
- బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఉంటూ కాంగ్రెస్ తరపున పోటీ చేయడమే కారణం
- ఇప్పటికే సుప్రీంలో కేవియట్ దాఖలు చేసిన ఇతర ఎమ్మెల్యేలు



నిత్యం నిఘా, హైదరాబాద్ : ఖైరతాబాద్ ఎమ్మెల్యేగా తనపై అనర్హత వేటు వేస్తూ తెలంగాణ హైకోర్టు వెలువరించిన తీర్పును దానం నాగేందర్ సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. శనివారం మధ్యాహ్నం ఆయన సర్వోన్నత న్యాయస్థానంలో స్పెషల్ లీవ్ పిటిషన్ (ఎస్ఎల్పీ) దాఖలు చేశారు. బీఆర్ఎస్ తరపున గెలిచి, ఆ తర్వాత కాంగ్రెస్‌లో చేరిన దానం నాగేందర్‌పై శుక్రవారం హైకోర్టు అనర్హత వేటు వేసిన విషయం విదితమే. సాంకేతికంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా కొనసాగుతూనే 2024 లోక్‌సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేయడం పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం కిందకు వస్తుందని హైకోర్టు స్పష్టం చేసింది. ఈ మేరకు ఆయన శాసనసభ సభ్యత్వాన్ని రద్దు చేస్తూ తీర్పు నిచ్చింది. ఈ అనర్హత 2024 ఏప్రిల్ 23వ తేదీ నుంచే వర్తిస్తుందని న్యాయస్థానం తన తీర్పులో పేర్కొంది. దానం నాగేందర్‌పై దాఖలైన అనర్హత పిటిషన్లను తిరస్కరిస్తూ గతంలో స్పీకర్ తీసుకున్న నిర్ణయాన్ని హైకోర్టు కొట్టివేసింది. ఈ తీర్పుతో ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానం ఖాళీ అయినట్లుగా పరిగణించాలని, తీర్పు ప్రతులను స్పీకర్ కార్యాలయానికి, ఎన్నికల సంఘానికి పంపాలని ఆదేశాలు జారీ చేసింది. మరోవైపు, ఇదే వ్యవహారంలో బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇప్పటికే సుప్రీంకోర్టులో కేవియట్ పిటిషన్లు దాఖలు చేశారు. ఈ అంశంపై తమ వాదనలు వినకుండా ఎలాంటి ఏకపక్ష నిర్ణయం తీసుకోవద్దని వారు అత్యున్నత న్యాయస్థానాన్ని కోరారు.

బండి సంజయ్ మానవత్వం..
కాన్వాయ్ ఆపి
ప్రమాద బాధితులకు సాయం

- రాజీవ్ రహదారిపై ప్రమాద బాధితులను ఆదుకున్న బండి
- డివైడర్‌ను ఢీకొని బోల్తా పడిన కారు.. బాలికకు తీవ్ర గాయాలు
- ఘటనను గమనించి తన కాన్వాయ్‌ను ఆపిన కేంద్ర మంత్రి
- గాయపడిన వారిని తన భద్రతా వాహనంలో ఆసుపత్రికి తరలింపు



2

ఎర్రవల్లి భూముల సర్వేలో మరో ట్విస్ట్..
180 ఎకరాలు మావేనంటున్న రైతులు!

- ఎర్రవల్లి 325 సర్వే నంబర్‌పై కొనసాగుతున్న పరిశీలన
- మొత్తం 388 ఎకరాల భూములపై అధికారుల సర్వే
- 180 ఎకరాలు తమవేనంటున్న వెంకటాపూర్ రైతులు
- పాత ఖాస్రా, సేత్వార్ రికార్డులు పరిశీలించాలని డిమాండ్
- ఎర్రవల్లి, వెంకటాపూర్, వరదరాజ్‌పూర్ హద్దుల పరిశీలన
- రైతులకు నోటీసుల తర్వాత ఎంజాయ్‌మెంట్ సర్వే



2

నిత్యం నిఘా
తెలుగు దినపత్రిక

వరంగల్ ఎయిర్‌పోర్టుకు మంచి

పేరు సూచించండి

- ప్రజలను కోరిన సీఎం రేవంత్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి.. దృష్టి సారించిందని, ప్రజలకు అత్యవసరమైన విమానాశ్రయ నిర్మాణాన్ని నిర్లక్ష్యం చేసిందని రేవంత్ రెడ్డి విమర్శించారు. తమ ప్రభుత్వం విమానాశ్రయ నిర్మాణానికి అవసరమైన భూసేకరణ కోసం రూ. 295 కోట్లు కేటాయించి, ఆ భూమిని ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియాకు (ఏఏఐ) అప్పగించినట్లు తెలిపారు. ఇది కేవలం విమానాశ్రయం మాత్రమే కాదని, పరిశ్రమలు, పర్యాటకం, విద్య, ఉపాధి, పెట్టుబడులకు ఒక నూతన ముఖద్వారమని ఆయన అభివర్ణించారు. అభివృద్ధి చెందుతున్న, అనుసంధానమవుతున్న తెలంగాణకు ఇది నిదర్శనమని పేర్కొన్నారు.

మూడు ప్యాకేజీల్లో పనులు

విమానాశ్రయ నిర్మాణ పనులను ఏఏఐ మూడు ప్యాకేజీలుగా చేపడుతోంది. మొదటి ప్యాకేజీలో 953 ఎకరాల ప్రాంగణం చుట్టూ ప్రహరీ నిర్మాణం, రెండో ప్యాకేజీలో రన్‌వే, పార్కింగ్, డ్రైనేజీ వ్యవస్థల పనులు ఉంటాయి. మూడో ప్యాకేజీలో భాగంగా రూ. 213.59 కోట్ల అంచనా వ్యయంతో టెర్మినల్ భవనం, ఏటీసీ టవర్, ఫైర్ స్టేషన్, పవర్ సబ్‌స్టేషన్లను నిర్మించనున్నారు. వీటికి సంబంధించిన టెండర్లను నవంబర్ నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. డిసెంబర్‌లో విమానాశ్రయ నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.

భారత యువత సత్తాకు

స్టార్టప్‌లే నిదర్శనం

- ప్రధాని మోదీ

మొదటిపేజీ తరువాయి.. ఈ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా 45 ప్రాంతాల నుంచి 51,000 మందికి పైగా యువతకు నియామక పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ.. "భారతదేశం నేడు ప్రపంచంలోనే మూడో అతిపెద్ద స్టార్టప్ వ్యవస్థగా నిలిచింది. గుర్తించబడిన స్టార్టప్‌లలో దాదాపు సగం టైర్-2, టైర్-3 నగరాల్లోనే ఉన్నాయి. ఇది భారతదేశ నూతన ఆర్థిక వ్యవస్థలో గ్రామాలు, పట్టణాలు, చిన్న నగరాల నుంచి వచ్చిన యువత కూడా కీలక పాత్ర పోషిస్తున్నారని చూపిస్తోంది" అని వివరించారు. చిన్న పట్టణాలకు చెందిన యువత తమ సొంత ఆలోచనలతో కొత్త కంపెనీలను స్థాపిస్తూ, తమతో పాటు ఇతర యువతకు ఉపాధి అవకాశాలను సృష్టిస్తున్నారని ప్రశంసించారు. ప్రభుత్వ రంగంతో పాటు ప్రైవేటు రంగంలోనూ ఉపాధి అవకాశాలను వేగంగా విస్తరించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని మోదీ స్పష్టం చేశారు. "ఈ లక్ష్యంతోనే సుమారు రూ. 1 లక్ష కోట్లతో 'ప్రధాన మంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన'ను ప్రారంభించాం. ఈ పథకం ద్వారా దాదాపు 2 కోట్ల మంది యువత తొలిసారిగా ఉద్యోగ రంగంలోకి ప్రవేశించే అవకాశం లభిస్తుంది. మొదటిసారి ఉద్యోగంలో చేరేవారికి రూ. 15,000 వరకు ప్రోత్సాహకం అందించడంతో పాటు, కొత్త ఉద్యోగాలను సృష్టించే యాజమాన్యాలకు కూడా ప్రోత్సాహకాలు ఉంటాయి" అని తెలిపారు. ప్రభుత్వ వ్యవస్థలో భాగం కాబోతున్న నూతన ఉద్యోగులకు ప్రధాని కీలక సూచనలు చేశారు. "మీరు, మీ తల్లిదండ్రులు ఎదుర్కొన్న ఇబ్బందులు, కష్టాలు దేశంలోని ఏ పౌరుడూ ఎదుర్కోకుండా చూడటమే మీ లక్ష్యం కావాలి. ప్రభుత్వ సేవలో చేరిన వెంటనే ఈ మిషన్‌ను మీరు చేపట్టాలి" అని పిలుపునిచ్చారు. నిరంతరం నేర్చుకోవడం, కొత్త నైపుణ్యాలు, టెక్నాలజీని అందిపుచ్చుకోవడం చాలా ముఖ్యమని ఆయన అన్నారు. ఇందుకోసం 'మిషన్ కర్మయోగి'ని రూపొందించినట్లు తెలిపారు. ఇప్పటికే 1.70 కోట్ల మంది ప్రభుత్వ ఉద్యోగులు 'iGOT కర్మయోగి' ప్లాట్‌ఫామ్‌లో చేరారని, కొత్తగా చేరే వారి కోసం 'కర్మయోగి ప్రారంభ్' అనే ప్రత్యేక కార్యక్రమాన్ని సిద్ధం చేశామని వివరించారు. మీరు మిమ్మల్ని ఎంతగా మెరుగుపరుచుకుంటే, దేశ పౌరులకు అంత మెరుగైన సేవలు అందించగలరని ప్రధాని పేర్కొన్నారు.

జన్వాడ ఫాంహౌస్..

నాలాపై కట్టిన అక్రమ నిర్మాణమే

: కాంగ్రెస్ ఎంపీలు

మొదటిపేజీ తరువాయి.. జన్వాడ ఫాంహౌస్ నిర్మాణానికి ఎలాంటి అనుమతులు లేవని, మురుగునీటి కాలువ (నాలా) పైనే ఈ అక్రమ నిర్మాణాన్ని చేపట్టారని సంచలన ఆరోపణలు చేశారు. ఇంత పెద్ద ఎత్తున నిబంధనలకు విరుద్ధంగా విస్తరించిన ఈ ఫాంహౌస్ భూముల వెనుక పెద్ద ఎత్తున అక్రమాలు దాగి ఉన్నాయని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి విమర్శించారు. కేటీఆర్ స్నేహితుడైన ప్రదీప్ రెడ్డి పేరుతో ఈ భూములు ఉన్నప్పటికీ, అసలు యజమానులెవరనే దానిపై అనేక అనుమానాలు ఉన్నాయన్నారు. గతంలో సత్యం రామలింగరాజుకు చెందిన భూముల్లోనే ఈ ఫాంహౌస్ నిర్మించారని, శతబిష ఆగ్రో ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ పేరుతో ఉన్న ఈ స్థలాల్లో కేటీఆర్ అర్ధాంగి శైలిమతో పాటు ఆయన అత్తగారి పేరిట కూడా భూములు ఉన్నాయని ఆరోపించారు. కేటీఆర్ మున్సిపల్ మంత్రిగా ఉన్న హయాంలో తన అధికార దుర్వినియోగానికి పాల్పడి ఈ అక్రమ నిర్మాణాన్ని ప్రోత్సహించారని, గతంలో ఈ ఫాంహౌస్ దగ్గర డ్రోన్ కెమెరా ఎగురవేసినందుకు రేవంత్ రెడ్డిపై అక్రమ కేసులు బనాయించిన విషయాన్ని ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు గుర్తుచేశారు.

ఎర్రవల్లి భూముల సర్వేలో మరో ట్విస్ట్.. 180 ఎకరాలు మావేనంటున్న రైతులు!

మొదటిపేజీ తరువాయి.. మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు చెందిన ఎర్రవల్లి ఫామ్‌హౌస్ సమీపంలోని ప్రభుత్వ భూముల సర్వేలో కీలక పరిణామం చోటుచేసుకుంది. సిద్దిపేట జిల్లా మార్కుక్ మండలం ఎర్రవల్లి గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 325లో ఉన్న 388 ఎకరాల భూమిపై రెవెన్యూ, సర్వే అధికారులు చేపట్టిన సర్వే మూడో రోజుకు చేరుకోగా, ఈ వివాదంలోకి పొరుగున ఉన్న వెంకటాపూర్ గ్రామస్థులు ప్రవేశించారు. సర్వే చేస్తున్న భూమిలో తమ వాటా కూడా ఉందని వారు కొత్త వాదనను తెరపైకి తెచ్చారు. వివరాల్లోకి వెళితే, సర్వే నంబర్ 325 కింద ఉన్న మొత్తం 388 ఎకరాల భూమిలో కేవలం 250 ఎకరాలు మాత్రమే ఎర్రవల్లికి చెందినవని, మిగిలిన సుమారు 180 ఎకరాలు తమ వెంకటాపూర్ గ్రామ పరిధిలోకి వస్తాయని గ్రామస్థులు చెబుతున్నారు. గతంలో రెవెన్యూ అధికారులు పొరపాటున తమ గ్రామ పరిధిలోని భూమిని ఎర్రవల్లి సర్వే నంబర్‌లో కలిపారని వారు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఖస్రా, పహాణీ వంటి పాత రెవెన్యూ రికార్డుల ఆధారంగా సర్వేను పక్కాగా నిర్వహించి, తమ భూమిని గుర్తించి వేరు చేయాలని వారు అధికారులను డిమాండ్ చేస్తున్నారు. మరోవైపు, అధికారులు తమ సర్వే ప్రక్రియను వేగవంతం చేశారు. ఈ భూమిని ప్రస్తుతం సాగు చేస్తున్న రైతులను గుర్తించే పనిలో భాగంగా వారికి నోటీసులు జారీ చేయడం ప్రారంభించారు. మొత్తం 215 మందికి నోటీసులు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకోగా, శనివారం ఒక్కరోజే సుమారు 50 మందికి నోటీసులు అందజేశారు. నిర్దేశిత తేదీల్లో రైతులు తమ భూముల పద్దకు వచ్చి, సంబంధిత వివరాలు అందించాలని ఆ నోటీసుల్లో పేర్కొన్నారు. ఈ నెల 21 నుంచి నాలుగు దశల్లో సర్వేను కొనసాగించనున్నట్లు అధికారులు తెలిపారు. నోటీసుల జారీ ప్రక్రియ పూర్తయ్యాక, క్షేత్రస్థాయిలో ప్రస్తుతం భూమిని సాగు చేస్తున్న, అనుభవంలో ఉన్న రైతులను గుర్తించేందుకు 'ఎంజాయ్‌మెంట్ సర్వే' కూడా నిర్వహిస్తామని స్పష్టం చేశారు. అయితే, వెంకటాపూర్ గ్రామస్థుల వాదనతో ఈ సర్వే ప్రక్రియ మరింత సంక్లిష్టంగా మారింది. రెండు గ్రామాల మధ్య నెలకొన్న ఈ సరిహద్దు వివాదాన్ని అధికారులు ఎలా పరిష్కరిస్తారన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

అండమాన్‌లో అల్పపీడనం.. మంగళవారం నాటికి తీవ్ర వాయుగుండం

మొదటిపేజీ తరువాయి.. ఆంధ్రప్రదేశ్‌కు మరోసారి వర్ష సూచన వెలువడింది. ఉత్తర అండమాన్, దాని పరిసర ప్రాంతాలలో అల్పపీడనం ఏర్పడినట్లు రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. ఇది రానున్న రోజుల్లో మరింత బలపడి తీవ్ర వాయుగుండంగా మారే అవకాశం ఉందని, దీని ప్రభావంతో కోస్తాంధ్రలో భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. ప్రజలు, ముఖ్యంగా మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. విపత్తుల నిర్వహణ సంస్థ కథనం ప్రకారం, ప్రస్తుతం అండమాన్‌లో కేంద్రీకృతమైన ఈ అల్పపీడనం క్రమంగా బలపడనుంది. సోమవారం నాటికి ఇది వాయుగుండంగా, మంగళవారం నాటికి తీవ్ర వాయుగుండంగా మారే అవకాశం ఉంది. అనంతరం వాయవ్య దిశగా పయనించి, బుధవారం ఉదయానికి దక్షిణ ఒడిశా – ఉత్తరాంధ్ర తీరాలకు చేరుకుంటుందని అంచనా వేస్తున్నారు. ఈ అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రంలో వాతావరణం మారనుంది. ఆదివారం నుంచే రాష్ట్ర వ్యాప్తంగా ఆకాశం మేఘావృతమై, పలుచోట్ల విస్తారంగా వర్షాలు పడతాయని తెలిపింది. ముఖ్యంగా సోమవారం నుంచి నాలుగు రోజుల పాటు కోస్తాంధ్రలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, తీరం వెంబడి గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు వీస్తాయని పేర్కొంది. ఈ నేపథ్యంలో రానున్న ఐదు రోజుల పాటు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. సముద్రం అల్లకల్లోలంగా ఉంటుందని, అలల తీవ్రత ఎక్కువగా ఉంటుందని అంచనా వేస్తున్నందున మత్స్యకారులు వేటకు వెళ్లరాదని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. తీరప్రాంత ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది.

ఇది ప్రకృతి తెచ్చిన కరవు కాదు, ముమ్మాటికీ కాంగ్రెస్ మార్క్ కరవు : హరీశ్‌రావు

మొదటిపేజీ తరువాయి.. మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్‌రావు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శనాస్త్రాలు సంధించారు. రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు ప్రకృతి వైపరీత్యం వల్ల వచ్చినవి కావని, ఇది ముమ్మాటికీ ప్రభుత్వ అసమర్థత వల్ల ఏర్పడిన కాంగ్రెస్ మార్క్ కరవు అని ఆయన ఆరోపించారు. కృష్ణా జలాలు వినియోగంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆయన ధ్వజమెత్తారు. శనివారం హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడుతూ, ఈ ఏడాది శ్రీశైలం నుంచి 84 టీఎంసీల నీటిని వినియోగించుకున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అసెంబ్లీలో పేర్కొనడం పచ్చి అబద్ధమని కొట్టిపారేశారు. వాస్తవానికి కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా ఇప్పటివరకు కేవలం 8 టీఎంసీల నీటిని మాత్రమే మళ్లించారని ఆయన స్పష్టం చేశారు. కల్వకుర్తి పథకంలోని ఐదు మోటార్లలో కేవలం రెండే పని చేస్తుండటం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. గత మూడేళ్లలో కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) గణాంకాల ప్రకారం ఆంధ్ర ప్రదేశ్ 718 టీఎంసీల నీటిని వినియోగించుకోగా, తెలంగాణ కేవలం 216 టీఎంసీలకే పరిమితమైందని ఆయన వివరించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2024-25 ఆర్థిక సంవత్సరంలోనే అత్యంత తక్కువ స్థాయిలో కృష్ణా జలాలను వినియోగించుకోవడం అత్యంత విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. "నీళ్లు అందుబాటులో ఉన్నాయి, ఎత్తిపోసేందుకు మోటార్లు సిద్ధంగా ఉన్నాయి. అయినప్పటికీ నీటిని మళ్లించలేని దుస్థితిలో ప్రభుత్వం ఉంది. అందుకే ఇది కాలం తెచ్చిన కరవు కాదు, కాంగ్రెస్ తెచ్చిన కరవు" అని ఆయన ఎద్దేవా చేశారు. ఏపీ ప్రభుత్వం పోతిరెడ్డిపాడు, వెలిగొండ ప్రాజెక్టుల ద్వారా అక్రమంగా నీటిని తరలించుకుపోతున్నా, తెలంగాణ ప్రభుత్వం మౌనంగా ఉండటం దారుణమని దుయ్యబట్టారు.

వంటగ్యాస్ సబ్సిడీకి బయోమెట్రిక్ తప్పనిసరి.. అక్టోబర్ 1 నుంచి కొత్త రూల్!

మొదటిపేజీ తరువాయి.. దేశీయ వంటగ్యాస్ (ఎల్పీజీ) వినియోగదారులకు కేంద్ర ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసింది. రాయితీ ధరపై వంటగ్యాస్ సిలిండర్లను పొందేందుకు 2026 అక్టోబర్ 1 నాటికి బయోమెట్రిక్ ఆధార్ ప్రామాణీకరణ (బీఏఏ) ప్రక్రియను పూర్తి చేయడం తప్పనిసరి అని స్పష్టం చేసింది. ఈ మేరకు కేంద్ర పెట్రోలియం, సహజవాయువు మంత్రిత్వ శాఖ శనివారం ఒక ప్రకటన విడుదల చేసింది. అర్హులైన కుటుంబాలకు మాత్రమే సబ్సిడీ ప్రయోజనాలు అందేలా చూడటంతో పాటు, గృహ అవసరాల సిలిండర్లు వాణిజ్య, పారిశ్రామిక రంగాలకు అక్రమంగా మళ్లకుండా నిరోధించడమే ఈ నిర్ణయం వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశమని ప్రభుత్వం వెల్లడించింది. ఆధార్‌తో బయోమెట్రిక్ అనుసంధానం చేయడం ద్వారా డూప్లికేట్, అనర్హమైన కనెక్షన్లను సులభంగా గుర్తించి తొలగించే అవకాశం ఉంటుందని పేర్కొంది. వినియోగదారులు వివిధ మార్గాల్లో ఈ బయోమెట్రిక్ ప్రక్రియను పూర్తి చేసే సౌలభ్యం ఉంది. సిలిండర్ డెలివరీ చేసే సమయంలో సిబ్బంది వద్ద ఉండే మొబైల్ యాప్ ద్వారా, లేదా నేరుగా సమీపంలోని గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ కార్యాలయాల్లో ఈ ప్రక్రియను పూర్తి చేయవచ్చు. వీటితో పాటు సంబంధిత ఆయిల్ మార్కెటింగ్ కంపెనీల అధికారిక మొబైల్ యాప్‌ల (ఇండేన్‌కు ఇండియన్ ఆయిల్ వన్, భారత్‌గ్యాస్‌కు హలోబీపీసీఎల్, హెచ్‌పీ గ్యాస్‌కు హెచ్‌పీ పే) ద్వారా కూడా వినియోగదారులు స్వయంగా ప్రామాణీకరణ చేసుకోవచ్చని ప్రభుత్వం సూచించింది. ఇప్పటికే బయోమెట్రిక్ ప్రక్రియ పూర్తి చేసిన వారు మళ్లీ చేయాల్సిన అవసరం లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. అయితే, నిర్ణీత గడువులోగా ఈ ప్రక్రియ పూర్తి చేయని పక్షంలో సబ్సిడీ వర్తించదు. అటువంటి వారు సిలిండర్‌ను మార్కెట్ ధరకే కొనుగోలు చేయాల్సి ఉంటుంది. సెప్టెంబర్ 19 నాటికి దేశవ్యాప్తంగా దాదాపు 90 శాతం మంది, అంటే 27.43 కోట్ల మంది వినియోగదారులు ఇప్పటికే బయోమెట్రిక్ ప్రామాణీకరణను పూర్తి చేశారని అధికారిక గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ప్రస్తుతం 14.2 కిలోల వంటగ్యాస్ సిలిండర్‌పై సుమారు రూ. 210 వరకు రాయితీ లభిస్తోంది. కేవలం అర్హులైన లబ్ధిదారులకు మాత్రమే ఈ ప్రయోజనం చేకూరేలా చూడటం ప్రభుత్వ ఆర్థిక సుస్థిరతకు అత్యవసరమని కేంద్ర ప్రభుత్వం తన ప్రకటనలో పేర్కొంది

వంటగ్యాస్ సబ్సిడీకి బయోమెట్రిక్ తప్పనిసరి.. అక్టోబర్ 1 నుంచి కొత్త రూల్!

మొదటిపేజీ తరువాయి.. కేంద్ర సహాయ మంత్రి, బీజేపీ సీనియర్ నేత బండి సంజయ్ మానవత్వాన్ని చాటుకున్నారు. మార్గమధ్యం లో జరిగిన ఒక రోడ్డు ప్రమాదాన్ని గమనించిన ఆయన, వెంటనే తన కాన్వాయ్‌ను నిలిపివేసి సహాయక చర్యల్లో పాల్గొన్నారు. ప్రమాదానికి గురైన బాధితులను తన భద్రతా వాహనంలోనే ఆసుపత్రికి తరలించి అండగా నిలిచారు. శనివారం సిద్ధిపేట నుంచి గజ్వేల్ వైపు వెళుతున్న ఒక కారు రాజీవ్ రహదారిపై అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొని బోల్తా పడింది. ఈ ప్రమాదం సమయంలో ఎయిర్ బ్యాగులు తెరుచుకోవడంతో కారు నడుపుతున్న వ్యక్తి, ముందు సీటులో ఉన్న ఆయన భార్య స్వల్ప గాయాలతో బయటపడ్డారు. అయితే, వెనుక సీటులో కూర్చున్న వారి కుమార్తెకు తల, ముక్కు భాగాల్లో తీవ్ర గాయాలయ్యాయి. అదే సమయంలో సిరిసిల్ల వైపు వెళుతున్న బండి సంజయ్ ఈ ప్రమాదాన్ని గమనించారు. వెంటనే తన వాహనాన్ని ఆపి, భద్రతా సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకున్నారు. కారులో చిక్కుకున్న బాధితులను బయటకు తీయడంలో స్వయంగా సహాయపడ్డారు. తీవ్రంగా గాయపడిన బాలికను, ఆమె తల్లిదండ్రులను వెంటనే తన కాన్వాయ్‌లోని భద్రతా వాహనంలో ఆసుపత్రికి తరలించారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు సూచించారు. ఆపదలో ఉన్నవారిని సకాలంలో ఆదుకున్న బండి సంజయ్ చొరవను పలువురు అభినందించారు.

నిత్యం నిఘా
తెలుగు దినపత్రిక

వినాయక నిమజ్జన ఏర్పాట్లపై ఏసీపీకి వినతి

మామునూరు, సెప్టెంబర్ 19 (నిత్యం నిఘా ప్రతినిధి): గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వినాయక విగ్రహాల నిమజ్జనం సాఫీగా, ప్రశాంతంగా జరిగేలా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని కోరుతూ రంగసాయిపేట్ కాలనీస్ డెవలప్మెంట్ అసోసియేషన్ ప్రతినిధులు మామునూరు ఏసీపీని కోరారు. ఈ సందర్భంగా మామునూరు ఏసీపీ క్యాంప్ కార్యాలయంలో ఏసీపీ శ్రీ వెంకటేశ్వర్లు, మామునూరు సీఐ శ్రీనివాస్‌లను రంగసాయిపేట్ కాలనీస్ డెవలప్మెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు కర్నె రవీందర్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. అనంతరం నిమజ్జన ఏర్పాట్లపై వినతిపత్రం అందజేశారు. 43వ డివిజన్ పరిధిలోని బెస్తం చెరువులో వర్షాభావ పరిస్థితుల కారణంగా నీటి మట్టం తక్కువగా ఉందని, దీంతో వినాయక విగ్రహాల నిమజ్జనానికి ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని వారు ఏసీపీ దృష్టికి తీసుకెళ్లారు. నీరు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో క్రేన్లను ఏర్పాటు చేసి విగ్రహాలు పూర్తిగా నిమజ్జనం అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే పోలీసు శాఖ, మున్సిపల్ అధికారులు, ఇరిగేషన్ శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్ట బందోబస్తు, అవసరమైన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా, సురక్షితంగా జరిగేలా సంబంధిత శాఖలు పూర్తి సహకారం



అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపురం మాజీ ఎంపీటీసీ పోశాల సదానందం, వెంకటేశ్వర కాలనీ అధ్యక్షుడు నాగబండి శ్రీనివాస్ గుప్తా, శివకుమార్‌తో పాటు పలువురు కాలనీవాసులు పాల్గొన్నారు.

అన్నం పరబ్రహ్మ స్వరూపం.. అన్నదానం మహోన్నత సేవ

- **గణనాథుని సన్నిధిలో గంగాపురి యూత్ ఆధ్వర్యంలో అన్నదానం**
- **భక్తులకు అన్నప్రసాదం వడ్డించిన మహిళలు**

పెద్దపల్లి జిల్లా/ మంథని, సెప్టెంబర్ 19 (నిత్యం నిఘా ప్రతినిధి): గంగాపురి: విఘ్నేశ్వరుని సన్నిధిలో భక్తిభావం వెల్లివిరిసింది. గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గంగాపురి యూత్ ఆధ్వర్యంలో గణపతి మండపం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయానికి తరలివచ్చిన భక్తులకు అన్నప్రసాదాన్ని అందించారు. కార్యక్రమంలో మహిళా సేవకులు భక్తులకు స్వయంగా అన్నప్రసాదాన్ని వడ్డిస్తూ సేవాభావాన్ని చాటుకున్నారు. గణనాథుని సేవలో భాగస్వాములై భక్తులకు ఆప్యాయంగా అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా గంగాపురి యూత్ యువకులు మాట్లాడుతూ “అన్నం పరబ్రహ్మ స్వరూపం.. అన్నదానం మహోన్నతమైన సేవ” అని అన్నారు. గణనాథుని ఆశీస్సులతో భక్తులకు అన్నప్రసాదం అందించే అవకాశం లభించడం ఆనందంగా ఉందన్నారు. అన్నదానం ద్వారా ఆధ్యాత్మిక తృప్తితో పాటు పుణ్యఫలం లభిస్తుందని విశ్వసిస్తున్నట్లు తెలిపారు. భక్తి, సేవాభావం, సోదరభావంతో నిర్వహించిన ఈ అన్నదాన కార్యక్రమం భక్తులను ఆకట్టుకుంది. యువతతో పాటు మహిళలు సైతం సేవా కార్యక్రమంలో భాగస్వాములు కావడంతో గణపతి ఉత్సవాలకు మరింత ఆధ్యాత్మిక శోభ చేకూరింది.





గ్రామాల్లో స్వచ్ఛత సేవ

- **భావుపేటలో ఘనంగా శ్రమదానం.. స్వచ్ఛతపై ప్రతిజ్ఞ**

హనుమకొండ /ఎల్కతుర్తి, సెప్టెంబర్ 19 (నిత్యం నిఘా ప్రతినిధి): స్వచ్ఛత సేవ–2026 కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్, సీఈఓ, డీఆర్‌డీఓ, డీపీఓ ఆదేశాల మేరకు ఎల్కతుర్తి మండలంలోని భావుపేట గ్రామంలో శనివారం స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహించారు. ఎంపీడీఓ విజయ్, ఎంపీఓ గణపతి, ఏపీఓ అనిత, స్వచ్ఛ భారత్ మిషన్ ప్రతినిధి సంపత్ కుమార్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో భారీగా శ్రమదానం చేపట్టారు. అనంతరం స్వచ్ఛతపై అవగాహన కల్పిస్తూ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ విజయ్ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామపంచాయతీల్లో స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛత సేవా కార్యక్రమాలు, శ్రమదానాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. గ్రామాల పరిశుభ్రతకు ప్రజలు, అధికారులు, సిబ్బంది సమిష్టిగా కృషి చేయాలని కోరారు. జిల్లా స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ ప్రతినిధి సంపత్ కుమార్ మాట్లాడుతూ చిన్నారుల నుంచి పెద్దల వరకు ప్రతి ఒక్కరూ స్వచ్ఛత కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని సూచించారు. తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన గ్రామాలను నిర్మించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్, ఎంపీఓ గణపతి, ఏపీఓ అనిత, ఈసీ శ్రీకాంత్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, జిల్లా స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ ప్రతినిధి సంపత్ కుమార్, మహిళలు, పంచాయతీ సిబ్బంది, ఈజీఎస్





సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

- **కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటామని హామీ**

వరంగల్ / సంగెం, సెప్టెంబర్ 19 (నిత్యం నిఘా ప్రతినిధి): సంగెం మండలంలోని కుంటపల్లి, నార్లావాయి గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన చిర్ర సుశీల, మాజీ గ్రామ పార్టీ అధ్యక్షుడు బూర ప్రకాష్ తండ్రి నర్సయ్య కుటుంబాలను పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం మొండ్రాయి గ్రామంలో విద్యుత్ షాక్‌కు గురై విశ్రాంతి తీసుకుంటున్న గుర్రం సుమన్‌ను, రోడ్డు ప్రమాదంలో గాయపడి కాలు కోల్పోయిన బొల్ల వెంకటయ్యను చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ కార్యకర్తల కుటుంబాలకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, కష్టకాలంలో వారికి తోడుగా నిలుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు, మాజీ జెడ్పీటీసీ గూడ సుదర్శన్‌రెడ్డి, మండల అధ్యక్షుడు సారంగపాణి, బీఆర్ఎస్ మండల నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, యూత్ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.





పురుగుల మందు సేవించిన వృద్ధురాలు మృతి

- **గుండె సంబంధిత అనారోగ్యంతో బాధపడుతున్న వృద్ధురాలు**

హనుమకొండ /ఎల్కతుర్తి, సెప్టెంబర్ 19 (నిత్యం నిఘా ప్రతినిధి): ఎల్కతుర్తి మండలం కేశవపూర్ గ్రామానికి చెందిన 75 ఏళ్ల వృద్ధురాలు పురుగుల మందు సేవించి చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. వృద్ధురాలు కొంతకాలంగా గుండె సంబంధిత అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఇటీవల ఆమె ఆరోగ్య పరిస్థితి మరింత క్షీణించడంతో పాటు గుండెకు నీరు చేరడంతో ఆయాసం ఎక్కువైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ క్రమంలో సెప్టెంబర్ 18న ఉదయం ఆమె ఇంట్లో పురుగుల మందు సేవించినట్లు కుటుంబ సభ్యులకు తెలియడంతో వెంటనే వరంగల్‌లోని ఎంజీఎం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ అదే రోజు సాయంత్రం మృతి చెందినట్లు వైద్యులు కుటుంబ సభ్యులకు తెలిపారు. మృతురాలి కుమార్తె ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎల్కతుర్తి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పురుగుల మందు సేవించడానికి దారితీసిన పరిస్థితులపై పోలీసులు విచారణ చేస్తున్నారు.



మీసేవ, సీఎస్సీల ద్వారా ఎరువుల బుకింగ్ సదుపాయం

- **రైతులు సద్వినియోగం చేసుకోవాలి: మండల వ్యవసాయ అధికారి**

హనుమకొండ /ఎల్కతుర్తి, సెప్టెంబర్ 19 (నిత్యం నిఘా ప్రతినిధి): ఎల్కతుర్తి మండలంలోని రైతులందరూ ఎరువుల బుకింగ్ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి సూచించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సెంట్రల్ ఫర్టిలైజర్ యాప్ ద్వారా ఎరువులను బుక్ చేసుకునే అవకాశం ఉన్నప్పటికీ, కొంతమంది రైతులు యాప్‌లో బుకింగ్ చేసుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రైతుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం మీసేవ కేంద్రాలు, కామన్ సర్వీస్ సెంటర్లు (సీఎస్సీలు) ద్వారా కూడా ఎరువులను బుక్ చేసుకునే అవకాశం కల్పించిందన్నారు. రైతులు తమకు సమీపంలోని మీసేవ లేదా సీఎస్సీ కేంద్రాన్ని సంప్రదించి అవసరమైన ఎరువులను బుక్ చేసుకోవచ్చని తెలిపారు. ఈ సేవకు సంబంధించి రైతుల నుంచి రూ.15 సేవా రుసుము వసూలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఎరువుల బుకింగ్ కోసం రైతులు అనవసర ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం కల్పించిన ఈ ప్రత్యామ్నాయ సదుపాయాన్ని వినియోగించుకోవాలని మండల వ్యవసాయ అధికారి కోరారు..



నిత్యం నిఘా
తెలుగు దినపత్రిక

వినాయక నిమజ్జన ఏర్పాట్లు వేగవంతం చేయాలి

- **ఆదివారం సాయంత్రంలోగా ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలి: జీడబ్ల్యూఎంసీ కమిషనర్ తేజావత్ వెంకన్న**



వరంగల్, సెప్టెంబర్ 19 (నిత్యం నిఘా ప్రతినిధి): హనుమకొండ నయీంనగర్‌లో ఫ్లెక్సీ షాపు యజమాని పెద్దబోయిన గణేష్ ఆత్మహత్యకు పాల్పడిన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. షాపులో ఎవరూ లేని సమయంలో ఈ ఘటన జరిగినట్లు సమాచారం. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. ఘటనకు గల కారణాలపై దర్యాప్తు చేపట్టారు. గణేష్‌కు భార్య రమ్యశ్రీ, ఇద్దరు కుమార్తెలు తన్ను సాయిశ్రీ, సాయిస్ఫూర్తి ఉన్నారు. కష్టపడి పనిచేసే వ్యక్తిగా గణేష్‌ను స్థానికులు పేర్కొన్నారు. ఆయన మృతితో కుటుంబ సభ్యులు, బంధువులు, పరిచయస్తులు విషాదంలో మునిగిపోయారు.నగరంలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా నిర్వహించనున్న గణేష్ విగ్రహాల నిమజ్జనానికి సంబంధించిన అన్ని ముందస్తు ఏర్పాట్లను ఆదివారం సాయంత్రంలోగా యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని వరంగల్ మహానగర పాలక సంస్థ (జీడబ్ల్యూఎంసీ) కమిషనర్ తేజావత్ వెంకన్న అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన నగరంలోని ప్రధాన నిమజ్జన ప్రాంతాలైన మడికొండ, బంధం, సిద్ధేశ్వర గుండం, ఊర్సుగుట్ట, చిన్న వడ్డేపల్లి, హసన్‌పర్తి, భీమారం తదితర చెరువులు, ఘాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆయా ప్రాంతాల్లోని పరిస్థితులను స్వయంగా సమీక్షించి, అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.

పారిశుధ్యానికి ప్రాధాన్యం

నిమజ్జనం జరిగే చెరువుల్లో పేరుకుపోయిన గుర్రపుడెక్కను తక్షణమే తొలగించాలని, పూడికతీత పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. చెరువుల పరిసరాల్లో పారిశుధ్య లోపాలు లేకుండా బ్లీచింగ్, క్రిమిసంహారక మందుల పిచికారీ చేపట్టాలని సూచించారు.

క్రేన్లు, తెప్పలు సిద్ధంగా ఉంచాలి

భారీ వినాయక విగ్రహాల నిమజ్జనం కోసం అవసరమైన సంఖ్యలో క్రేన్లను అందుబాటులో ఉంచాలని కమిషనర్ సూచించారు. సురక్షితంగా నిమజ్జనం నిర్వహించేందుకు అవసరమైన తెప్పలను కూడా ముందుగానే సిద్ధం చేయాలని ఆదేశించారు.

గజ ఈతగాళ్లు, లైఫ్ జాకెట్లు అందుబాటులో ఉండాలి

నిమజ్జన కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా నైపుణ్యం కలిగిన గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని, అవసరమైన లైఫ్ జాకెట్లను సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు.

లైటింగ్, తాగునీరు, వైద్య శిబిరాలు

నిమజ్జనం రాత్రి వేళల్లో కూడా కొనసాగే అవకాశం ఉన్నందున చెరువులు, ఘాట్లు, రాకపోకల మార్గాల్లో తగినంత వెలుతురు ఉండేలా హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయాలని సూచించారు. భక్తుల కోసం తాగునీటి సదుపాయం, వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కమిషనర్ తేజావత్ వెంకన్న సూచించారు. నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంతంగా, సురక్షితంగా జరిగేలా అవసరమైన అన్ని ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు.

గణేష్ యాదవ్ మృతదేహానికి విష్ణువర్ధన్‌రెడ్డి నివాళి



హనుమకొండ , సెప్టెంబర్ 19 (నిత్యం నిఘా ప్రతినిధి): వరంగల్ పశ్చిమ నియోజకవర్గం 52వ డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ యువజన నాయకుడు పెద్దబోయిన గణేష్ యాదవ్ ప్రమాదవశాత్తు మృతి చెందారు. ఈ నేపథ్యంలో శనివారం ఎంజీఎం ఆస్పత్రి మార్చురీ వద్ద గణేష్ యాదవ్ భౌతికదేహానికి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అల్లుడు విష్ణువర్ధన్‌రెడ్డి నివాళులర్పించారు. అనంతరం గణేష్ యాదవ్ కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. గణేష్ యాదవ్ మృతి పట్ల విచారం వ్యక్తం చేస్తూ, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు.

మూలుగుతున్న నిధులు.. పట్టించుకోని ఎంపీడీఓ

- **15వ ఆర్థిక సంఘం నిధులను అభివృద్ధి పనులకు వినియోగించాలి : బీజేపీ మండల అధ్యక్షుడు వినుకోళ్ల చక్రవర్తి**



ఏటూరునాగారం, సెప్టెంబర్ 19 (నిత్యం నిఘా ప్రతినిధి): మండలంలోని అభివృద్ధి పనులకు వినియోగించాల్సిన నిధులు అందుబాటులో ఉన్నప్పటికీ పనులు చేపట్టడంలో మండల పరిషత్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని బీజేపీ మండల అధ్యక్షుడు వినుకోళ్ల చక్రవర్తి ఆరోపించారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. 15వ ఆర్థిక సంఘం నిధులకు సంబంధించి ఎంపీడీఓ కార్యాలయంలో సుమారు రూ.70 లక్షల వరకు నిధులు జమై ఉన్నాయని, వాటిని గ్రామ పంచాయతీల వారీగా అభివృద్ధి పనులకు ఖర్చు చేయాల్సి ఉన్నప్పటికీ ఇప్పటివరకు వినియోగించకుండా నిల్వ ఉంచారని ఆయన ఆరోపించారు. నిధులను సకాలంలో వినియోగించకపోతే తిరిగి వెనక్కి వెళ్లే అవకాశం ఉందని పేర్కొన్నారు. మండలంలోని గ్రామ పంచాయతీల పరిధిలో అనేక సమస్యలు ఉన్నాయని, వాటి పరిష్కారానికి అభివృద్ధి పనులు చేపట్టాల్సిన అవసరం ఉందని చక్రవర్తి అన్నారు. అయితే ఎంపీడీఓ శ్రీనివాస్ ఆయా సమస్యలపై తగినంత దృష్టి సారించడం లేదని ఆరోపించారు. అధికారులు రాజకీయాలకు అతీతంగా పనిచేస్తూ గ్రామాల అభివృద్ధికి అందుబాటులో ఉన్న నిధులను సద్వినియోగం చేయాలని ఆయన కోరారు. ఇప్పటికైనా ఎంపీడీఓ సమస్యలపై దృష్టి సారించి, 15వ ఆర్థిక సంఘం నిధులను నిబంధనల ప్రకారం వినియోగిస్తూ మండల అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అయితే, నిధుల నిల్వ, వినియోగం మరియు వాటి గడువుకు సంబంధించిన వివరాలపై అధికారుల అధికారిక వివరణ అందాల్సి ఉంది.

కాటాపురం పాత బస్టాండ్‌లో ఘనంగా అన్నదానం

- **వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమం**

ములుగు జిల్లా /తాడ్వాయి, సెప్టెంబర్ 19 (నిత్యం నిఘా న్యూస్): తాడ్వాయి మండల పరిధిలోని కాటాపురం గ్రామ పాత బస్టాండ్‌లో వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మహా అన్నదాన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అన్నదాతలైన శేషాద్రి చారి–స్వప్నిక దంపతుల ఆధ్వర్యంలో ఈ అన్నదాన కార్యక్రమం జరిగింది. ముందుగా దంపతులు విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించి స్వామివారికి నైవేద్యం సమర్పించిన అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో వినాయక ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షుడు గాదె అమృత చారి, అధ్యక్షుడు నెల్లుట్ల రాము, ప్రధాన కార్యదర్శి మైసది చరణ్, కోశాధికారి బెల్లంకొండ నరేష్, సహాయ కార్యదర్శులు నూతి ఆదర్శ్, పల్లెర్ల నిరంజన్, చిట్టినేని శ్రీనివాస్, కాయతి శివ, పల్లెర్ల గోవర్ధన చారి, ముత్తెన లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు. అలాగే బతుకమ్మ కమిటీ మహిళలు మేడిశెట్టి పుల్లమ్మ, గాదె రమాదేవి,



అల్లి తిరుపతమ్మ, నిరోష, శిరీష తదితరులు పాల్గొని అన్నదాన కార్యక్రమంలో సేవలందించారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పుస్తక జ్ఞానానికి క్షేత్ర అనుభవం

- **ఆరెంద విద్యార్థుల విజ్ఞాన యాత్ర**
- **కాకతీయ దేవాలయాలు, తాడిచెర్ల ఓపెన్‌కాస్ట్ సందర్శన**



పెద్దపల్లి జిల్లా / మంథని, సెప్టెంబర్ 19 (నిత్యం నిఘా ప్రతినిధి): మంథని మండలం ఆరెంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు నిర్వహించిన ఒకరోజు క్షేత్ర పర్యటన విజ్ఞానదాయకంగా సాగింది. ముత్తారం మండలం సందరెల్లిలోని కాకతీయుల కాలం నాటి దేవాలయాలు, తాడిచెర్ల ఓపెన్‌కాస్ట్ ప్రాంతాన్ని విద్యార్థులు సందర్శించి చరిత్ర, శాస్త్ర, పారిశ్రామిక రంగాలకు సంబంధించిన అంశాలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. క్షేత్ర పర్యటనలో భాగంగా సందరెల్లి ప్రాంతంలోని కాకతీయుల కాలం నాటి రెండు దేవాలయాలను విద్యార్థులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు కాకతీయుల కాలం నాటి చారిత్రక వారసత్వం, ఆనాటి జీవన విధానం, నిర్మాణ శైలి, దేవాలయాల ప్రత్యేకతలను విద్యార్థులకు వివరించారు. ఆలయాల కుడ్యాలపై కనిపించే శిల్పకళా నైపుణ్యం, విగ్రహాల తయారీ విధానం, మానేరు నది ఒడ్డున భారీ దేవాలయాల నిర్మాణానికి దారితీసిన ఆనాటి చారిత్రక, రాజకీయ పరిస్థితులపై అవగాహన కల్పించారు. అలాగే సందరెల్లి పరిసర ప్రాంతాల్లో కనిపించే చాళుక్యుల కాలం నాటి నాగశిలలు, కాకతీయుల అనంతర కాలానికి చెందిన రాతి విగ్రహాలను విద్యార్థులు పరిశీలించారు. వాటి చారిత్రక ప్రాధాన్యతను ఉపాధ్యాయులు వివరించారు. పుస్తకాల్లో చదివిన చారిత్రక అంశాలను ప్రత్యక్షంగా పరిశీలించే అవకాశం లభించడంతో విద్యార్థుల్లో చరిత్రపై ఆసక్తి మరింత పెరిగింది. అనంతరం విద్యార్థులు తాడిచెర్ల ఓపెన్‌కాస్ట్ ప్రాంతాన్ని సందర్శించారు. దేశ పారిశ్రామిక ప్రగతిలో బొగ్గు ప్రాధాన్యత, బొగ్గు వెలికితీతలో అనుసరించే వివిధ పద్ధతులు, ఓపెన్‌కాస్ట్ విధానం, దాని వెనుక ఉన్న సాంకేతిక అంశాలను విద్యార్థులకు వివరించారు. బొగ్గు వెలికితీత ప్రక్రియను ప్రత్యక్షంగా పరిశీలించడం ద్వారా పారిశ్రామిక రంగంపై విద్యార్థులకు అవగాహన ఏర్పడింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈదులపల్లి నరసింహారావు మాట్లాడుతూ క్షేత్ర పర్యటనల ద్వారా విద్యార్థులకు పుస్తక జ్ఞానంతో పాటు ప్రత్యక్ష అనుభవం లభిస్తుందని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో పరిశీలనా శక్తిని పెంపొందించడంతో పాటు చారిత్రక, శాస్త్రీయ, పారిశ్రామిక అంశాలపై అవగాహన పెంచుతాయని పేర్కొన్నారు. తరగతి గదిలో నేర్చుకున్న విషయాలను క్షేత్ర స్థాయిలో ప్రత్యక్షంగా పరిశీలించడం ద్వారా విద్యార్థులు వాటిని మరింత సులభంగా అర్థం చేసుకోగలుగుతారని తెలిపారు. విద్యార్థుల్లో విజ్ఞానాన్ని పెంపొందించాలనే ఉద్దేశంతో ఉపాధ్యాయులతో కలిసి ఈ క్షేత్ర పర్యటన నిర్వహించినట్లు వివరించారు. ప్రధానోపాధ్యాయుడు ఈదులపల్లి నరసింహారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ పర్యటనలో పాఠశాల ఉపాధ్యాయులు సువార్త, పద్మజ, మమత, గియాజుద్దీన్, శ్రీలత, శ్రీవాణి, సహేందర్, రాజు, అమన్ పాల్గొన్నారు.

నిత్యం నిఘా
తెలుగు దినపత్రిక

విద్యుత్ వైర్లతో ఎలక్ట్రిక్ బస్సుకు బ్రేక్.. కాటాపురం ప్రయాణికుల అవస్థలు

ములుగు జిల్లా /తాడ్వాయి, సెప్టెంబర్ 19 (నిత్యం నిఘా న్యూస్): తాడ్వాయి మండల పరిధిలోని కాటాపురం గ్రామంలో ఎలక్ట్రిక్ బస్సు ప్రయాణికులకు పూర్తిస్థాయిలో అందుబాటులోకి రాకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని ప్రయాణికులు చెబుతున్నారు. ప్రయాణికుల సౌకర్యార్థం ఆర్టీసీ అధికారులు రంగాపురం నుంచి హైదరాబాద్‌కు ఎలక్ట్రిక్ బస్సు సర్వీసును ఏర్పాటు చేసినప్పటికీ, కాటాపురం పాత బస్టాండ్ వరకు బస్సు రావడం లేదని వారు పేర్కొంటున్నారు. బస్సు ఎత్తుగా ఉండటంతో కాటాపురం పాత బస్టాండ్‌కు వెళ్లకుండా కాటాపూర్ క్రాస్ వద్ద నుంచే వెళ్లిపోతున్నట్లు ప్రయాణికులు తెలిపారు. దీంతో పాత బస్టాండ్ పరిసర ప్రాంతాలకు వెళ్లాల్సిన ప్రయాణికులు సుమారు కిలోమీటరు దూరం నడవాల్సి వస్తోందని వాపోతున్నారు. బస్సు గ్రామంలోకి ఎందుకు రావడం లేదని డ్రైవర్‌ను ప్రశ్నించగా, తమకు లోపలికి రావడంలో ఎలాంటి అభ్యంతరం లేదని, అయితే రహదారిపై విద్యుత్ వైర్లు కిందికి వేలాడుతూ ఉండటంతో బస్సును ముందుకు తీసుకెళ్లలేకపోతున్నామని డ్రైవర్ తెలిపినట్లు ప్రయాణికులు పేర్కొన్నారు. ఈ సమస్య పరిష్కారానికి విద్యుత్ శాఖ అధికారులు స్పందించి రహదారిపై కిందికి వేలాడుతున్న విద్యుత్ వైర్లను సరిచేయాలని ప్రజలు కోరుతున్నారు. వైర్లను తగిన ఎత్తుకు ఏర్పాటు చేసి ఎలక్ట్రిక్ బస్సు కాటాపురం పాత బస్టాండ్ వరకు వచ్చేలా సంబంధిత శాఖలు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అదేవిధంగా పాత బస్టాండ్ ప్రాంతంలో



కొందరు వ్యాపారులు తమ దుకాణాల ముందు వాహనాలను నిలిపివేయడం వల్ల కూడా రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని స్థానికులు పేర్కొంటున్నారు. వ్యాపారులు కూడా సహకరించి వాహనాలను రహదారిపై కాకుండా తమకు అందుబాటులో ఉన్న స్థలాల్లో పార్కింగ్ చేసుకోవాలని కోరుతున్నారు. విద్యుత్ వైర్లు, రహదారి ఆక్రమణలు, పార్కింగ్ సమస్యలను సంబంధిత అధికారులు పరిశీలించి పరిష్కరిస్తే ఎలక్ట్రిక్ బస్సు పాత బస్టాండ్ వరకు చేరుకోవడంతో పాటు ప్రయాణికులకు మరింత సౌకర్యం కలుగుతుందని స్థానికులు ఆశిస్తున్నారు.

డిజిటల్ క్రాప్ సర్వేలో పంటల వివరాలు తప్పనిసరిగా నమోదు చేసుకోండి

- **పంటల వివరాలు నమోదైతేనే ధాన్యం, పత్తి విక్రయానికి అవకాశం**

హనుమకొండ /ఎల్కతుర్తి, సెప్టెంబర్ 19 (నిత్యం నిఘా ప్రతినిధి): ఎల్కతుర్తి మండలంలోని అన్ని గ్రామాల రైతులు ప్రభుత్వం నిర్వహిస్తున్న డిజిటల్ క్రాప్ సర్వేలో ప్రస్తుత వానాకాలం సీజన్‌లో సాగు చేస్తున్న పంటల వివరాలను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని అధికారులు సూచించారు. డిజిటల్ క్రాప్ సర్వేలో పంటల వివరాలు నమోదు చేసుకుంటేనే ధాన్యాన్ని విక్రయించడంతో పాటు పత్తిని సీసీఐకి విక్రయించే అవకాశం ఉంటుందని తెలిపారు. మండలంలోని 13 రెవెన్యూ గ్రామాల్లో 13 మంది క్రాప్ సర్వే వాలంటీర్లు రైతుల పంటల వివరాలను నమోదు చేస్తున్నారు. రైతులు సర్వే సిబ్బందికి సహకరించి తమ పొలాల్లో సాగు చేస్తున్న పంటల వివరాలను తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని అధికారులు కోరారు. ఇందులో భాగంగా శనివారం ఎల్కతుర్తి రెవెన్యూ గ్రామ పరిధిలోని చింతలపల్లి, పెంచికల్పేట, సూరారం గ్రామాల్లో కొనసాగుతున్న డిజిటల్ క్రాప్



సర్వే ప్రక్రియను అధికారులు పరిశీలించారు. పంటల వివరాల నమోదు ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించి సిబ్బందికి అవసరమైన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు పున్నంచందర్, బాబు, క్రాప్ సర్వేయర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ముత్తారం మండల ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సత్కారం

15 మంది ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డులు ప్రదానం

పెద్దపల్లి జిల్లా / మంథని, సెప్టెంబర్ 19 (నిత్యం నిఘా ప్రతినిధి): విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తున్న ఉపాధ్యాయుల సేవలను గుర్తించి, వారిని ప్రోత్సహించే ఉద్దేశంతో ముత్తారం మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డుల ప్రదానోత్సవాన్ని శుక్రవారం దర్యాపూర్‌లోని తెలంగాణ గురుకుల పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. మండల విద్యాధికారి హరి ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలకు చెందిన 15 మంది ఉపాధ్యాయులను ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేసి ఘనంగా సత్కరించారు. అవార్డులు అందుకున్న వారిలో పోతారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డి. లక్ష్మీరాజం, దర్యాపూర్ తెలంగాణ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ కె. సంతోష్ కుమార్, ముత్తారం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ ప్రత్యేక అధికారి జి. స్వప్న, ఖమ్మంపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డి. మల్లయ్య, పోతారం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి. సత్తయ్య, ముత్తారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు పి. సూర్యప్రకాశ్, ఖమ్మంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు టి. మల్లయ్య ఉన్నారు. అలాగే పోతారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు టి. రజిత,



దర్యాపూర్ తెలంగాణ గురుకుల పాఠశాల ఉపాధ్యాయురాలు పి. స్వర్ణలత, కేశనపల్లి ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయుడు ఈ. లక్ష్మణ్, మైదంబండ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు ఎస్. తిరుపతి, మచ్చుపేట ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు కె. సృజన, కాజీపల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు జె. వెంకటేష్, ఖమ్మంపల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు డి. మమత, ముత్తారం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ ఉపాధ్యాయురాలు టి. రాధిక అవార్డులు అందుకున్నారు. ఈ కార్యక్రమానికి దర్యాపూర్ సర్పంచ్ రాపెల్లి రాజయ్య, ముత్తారం సముదాయ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మ, ఖమ్మంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు సునీల్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి హరి ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. ఉపాధ్యాయుల నిబద్ధత, అంకిత భావం, సేవలను గుర్తించి సత్కరించడం ద్వారా వారిలో మరింత స్ఫూర్తి కలుగుతుందని పేర్కొన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ప్రతి ఒక్కరినీ అభినందిస్తూ, విద్యార్థుల విద్యాభివృద్ధికి మరింత అంకితభావంతో పనిచేయాలని ఆకాంక్షించారు.

చెత్త తొలగించి.. ముగ్గులు, మొక్కలతో కొత్త శోభ

- **హనుమకొండలో ఘనంగా 'స్వచ్ఛత హీ సేవా' కార్యక్రమం**





హనుమకొండ, సెప్టెంబర్ 19 (నిత్యం నిఘా ప్రతినిధి): పరిశుభ్రతతోనే ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించవచ్చనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేలా హనుమకొండ పరిధిలో 'స్వచ్ఛత హీ సేవా' కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. ఇందులో భాగంగా లష్కర్ సింగారం, నయీంనగర్ తదితర ప్రాంతాల్లోని పలు కాలనీల్లో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టారు. ఎన్నాళ్లుగానో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని మున్సిపల్, స్వచ్ఛంద సిబ్బంది తొలగించి ఆయా ప్రాంతాలను శుభ్రపరిచారు. అనంతరం ఖాళీ ప్రదేశాల్లో రంగురంగుల ముగ్గులు వేసి, పూలు, పచ్చదనాన్ని పెంచే మొక్కలను నాటారు. దీంతో ఆయా ప్రాంతాలు పరిశుభ్రంగా, ఆహ్లాదకరంగా మారాయి.

తడి, పొడి చెత్తపై అవగాహన

పరిశుభ్రతతో పాటు ప్రజల్లో బాధ్యతను పెంపొందించేందుకు స్థానిక కాలనీవాసులు, పాఠశాల విద్యార్థులకు తడి చెత్త–పొడి చెత్తను వేరు చేయడంపై అవగాహన కల్పించారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా ఇంటి వద్దనే తడి, పొడి చెత్తగా వేరు చేసి, నిర్దేశిత పద్ధతిలో పారవేయడం వల్ల కలిగే ప్రయోజనాలను నిర్వాహకులు వివరించారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటితో పాటు పరిసరాల పరిశుభ్రతను కూడా సామాజిక బాధ్యతగా స్వీకరించాలని, క్రమం తప్పకుండా స్వచ్ఛత నియమాలను పాటించాలని నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, విద్యార్థులు, పారిశుధ్య సిబ్బంది, కాలనీవాసులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పెద్దాపూర్ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా పేరెంట్ - టీచర్ సమావేశం

- **ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచ్ ఎలకటి రవి**





హనుమకొండ జిల్లా /ఆత్మకూరు, సెప్టెంబర్ 19 (నిత్యం నిఘా ప్రతినిధి): ఆత్మకూరు మండలం పెద్దాపూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో శనివారం పేరెంట్–టీచర్ మీటింగ్‌ను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మడే భిక్షపతి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి గ్రామ సర్పంచ్ ఎలకటి రవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఎలకటి రవి మాట్లాడుతూ పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల చూపిస్తున్న శ్రద్ధ అభినందనీయమని అన్నారు. విద్యార్థుల విద్యాభివృద్ధితో పాటు పాఠశాలలో అవసరమైన సౌకర్యాల కల్పనపై కూడా ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు గ్రామ పాలకవర్గంతో చర్చిస్తూ కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించాలని సూచించారు. విద్యార్థులు విద్యావంతులైనప్పుడే దేశ ప్రగతి మరింత సాధ్యమవుతుందని అన్నారు.

విద్యార్థులకు ప్రభుత్వం ప్రత్యేక సౌకర్యాలు

ప్రస్తుత విద్యా సంవత్సరంలో ప్రభుత్వం విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ యూనిఫాంలతో పాటు షూస్, బెల్టులు, టైలు అందిస్తోందని సర్పంచ్ తెలిపారు. బాలికలకు ప్రత్యేక కిట్లను కూడా అందిస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులు ఆకర్షణీయమైన యూనిఫాంలతో పాఠశాలకు హాజరవుతుండటంతో పాఠశాల వాతావరణం మరింత ఆహ్లాదకరంగా, హుందాగా కనిపిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జిల్లాల కుమార్, వార్డు సభ్యులు విలన్, పాఠశాల ఉపాధ్యాయినులు జి. ఉషారాణి, పి. అనిత, త్రివేణి, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీల్యాడ్స్ పనులు త్వరగా పూర్తి చేయాలి

- వారం రోజుల్లో మరోసారి పనుల పురోగతిపై సమీక్ష
- పెండింగ్ పనులపై ప్రత్యేక దృష్టి సారించాలి: కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి



హనుమకొండ, సెప్టెంబర్ 19 (నిత్యం నిఘా ప్రతినిధి): ఎంపీ స్థానిక ప్రాంత అభివృద్ధి పథకం (ఎంపీల్యాడ్స్) నిధులతో హనుమకొండ జిల్లాలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో ఎంపీల్యాడ్స్ పనుల పురోగతిపై పంచాయతీరాజ్, ఆర్‌అండ్‌బీ, మిషన్ భగీరథ, టీజీఐడీసీ తదితర శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయా శాఖల పరిధిలో చేపట్టిన పనుల ప్రస్తుత పరిస్థితి, పూర్తయిన పనులు, పురోగతిలో ఉన్న పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎంపీల్యాడ్స్ నిధులతో చేపట్టిన పనుల్లో పురోగతిలో ఉన్న వాటిని వేగంగా పూర్తి చేయాలని సూచించారు. ఇంకా ప్రారంభం కాని, వివిధ కారణాలతో పెండింగ్‌లో ఉన్న పనులను కూడా త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పనుల నాణ్యత విషయంలో రాజీ పడకుండా నిర్దేశిత ప్రమాణాల మేరకు పనులు చేపట్టాలని సూచించారు. ఎంపీల్యాడ్స్ అభివృద్ధి పనుల పురోగతిపై వారం రోజుల్లో మరోసారి సమీక్ష నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. అప్పటిలోగా పనుల పురోగతిలో స్పష్టమైన మార్పు కనిపించేలా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. సమావేశంలో ముఖ్య ప్రణాళిక అధికారి సత్యనారాయణరెడ్డి, ఆర్‌అండ్‌బీ ఈఈ దేవిక చౌహాన్, మిషన్ భగీరథ ఇంట్రా ఈఈ గాయత్రి, పంచాయతీరాజ్ ఈఈ రాజగోపాల్‌రావు, డీఈలు శ్రీనివాస్‌రావు, శిరీష, యుగంధర్, రామ్‌దేవ్, సాంకేతిక సలహాదారు నరేందర్‌రెడ్డి, టీజీఐడీసీ ఏఈ ఎం.డి. అజీజ్‌ఖాన్, పంచాయతీరాజ్ ఏఈలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మల్లూరు లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి మహర్దశ

- కళ్యాణ మండపం, డార్మిటరీ, అన్నదాన సత్రం ఏర్పాటుకు కార్యాచరణ
- త్వరలో మల్లూరులో క్షేత్రస్థాయి పరిశీలన



ములుగు జిల్లా , సెప్టెంబర్ 19 (నిత్యం నిఘా ప్రతినిధి): ములుగు జిల్లాలోని ప్రసిద్ధ మల్లూరు లక్ష్మీనరసింహస్వామి దేవాలయాన్ని మరింత అభివృద్ధి చేసి భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ఈ మేరకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క రాష్ట్ర సచివాలయంలో దేవాలయ అభివృద్ధి పనులపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. సమావేశంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావుతో పాటు ప్రముఖ వాస్తుశిల్పులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఆలయ ప్రస్తుత పరిస్థితి, భక్తుల రాకపోకలు, అందుబాటులో ఉన్న సౌకర్యాలు, భవిష్యత్ అవసరాలపై సమావేశంలో చర్చించారు. భక్తులకు మెరుగైన వసతులు కల్పించడంతో పాటు మల్లూరు క్షేత్ర చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాధాన్యతను కాపాడేలా అభివృద్ధి పనులు చేపట్టాలని మంత్రి సీతక్క సూచించారు. ఇందులో భాగంగా కళ్యాణ మండపం, డార్మిటరీ, అన్నదాన సత్రం తదితర మౌలిక వసతుల ఏర్పాటుపై కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. అయితే అభివృద్ధి పేరుతో ఆలయ పవిత్రతకు, ప్రస్తుత నిర్మాణ స్వరూపానికి ఎలాంటి ఇబ్బంది కలగకూడదని మంత్రి స్పష్టం చేశారు. ఆలయ నిర్మాణ ప్రత్యేకత, పరిసరాల స్వభావం, భక్తుల అవసరాలను పరిగణనలోకి తీసుకుని సమగ్ర ప్రణాళిక రూపొందించాలని వాస్తుశిల్పులు, అధికారులను ఆదేశించారు.

త్వరలో మల్లూరులో పర్యటన

అభివృద్ధి పనుల రూపకల్పనను ఖరారు చేసేందుకు త్వరలో మల్లూరు లక్ష్మీనరసింహస్వామి దేవాలయాన్ని క్షేత్రస్థాయిలో సందర్శించాలని సమావేశంలో నిర్ణయించారు. అక్కడి పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించిన అనంతరం అభివృద్ధి పనులకు సంబంధించిన తుది రూపకల్పనను ఖరారు చేయనున్నారు.

రాక్ టెస్ట్‌కు నిర్ణయం

కొత్తగా చేపట్టనున్న నిర్మాణాలకు భూమి స్థితిగతులు, నిర్మాణ సామర్థ్యాన్ని నిర్ధారించేందుకు రాక్ టెస్ట్‌ను త్వరితగతిన నిర్వహించాలని నిర్ణయించారు. రాక్ టెస్ట్ నివేదిక ఆధారంగా తదుపరి నిర్మాణ పనులకు సంబంధించిన సాంకేతిక అంశాలను ఖరారు చేయనున్నారు. భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతితో పాటు అవసరమైన మౌలిక సదుపాయాలు అందేలా మల్లూరు క్షేత్రాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయాలని మంత్రి సీతక్క సూచించారు. పనులు నాణ్యతా ప్రమాణాలతో, సమన్వయంతో, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

చిన్న ఓదాలలో ఘనంగా తల్లిదండ్రుల సమావేశం

- విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసుల పంపిణీ
- పాఠశాల ఆవరణలో పూలు, పండ్ల మొక్కలు నాటిన ప్రజాప్రతినిధులు



పెద్దపల్లి జిల్లా / మంథని, సెప్టెంబర్ 19 (నిత్యం నిఘా ప్రతినిధి): మంథని మండలం చిన్న ఓదాల ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు బి. శారద ఆధ్వర్యంలో తల్లిదండ్రుల సమావేశం (పిటిఎం) నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల విద్యాభివృద్ధి, పాఠశాల అభివృద్ధి, విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు తదితర అంశాలపై తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు చర్చించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ నాగుల శారద రాజయ్య, ఉప సర్పంచ్ వేముల శ్రావణ్ కుమార్, వార్డు సభ్యులు ముత్యాల లక్ష్మణ్, మంథని లావణ్య, గ్రామస్తులు ముత్యాల చంద్రశేఖర్, ముత్యాల రాజేష్‌తో పాటు తల్లిదండ్రులు లింగాల శేఖర్, గువ్వల పద్మ, మంథని లావణ్య, చేద రజిత, మంథని సుప్రియ, పవిత్ర తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసుల పంపిణీ

సమావేశం అనంతరం గ్రామ సర్పంచ్ నాగుల శారద రాజయ్య విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులను పంపిణీ చేశారు. విద్యార్థుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ సామగ్రిని అందించడం పట్ల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

పాఠశాల ఆవరణలో మొక్కలు నాటిన ప్రజాప్రతినిధులు

అనంతరం పర్యావరణ పరిరక్షణలో భాగంగా పాఠశాల ఆవరణలో పూల మొక్కలు, పండ్ల మొక్కలను నాటారు. పాఠశాల పరిసరాలను పచ్చదనంతో, ఆహ్లాదకరంగా తీర్చిదిద్దేందుకు మొక్కలు నాటడం పట్ల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. పాఠశాల అభివృద్ధికి తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు కలిసి సహకరించాలని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు.

లింగాల గ్రామంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం

- వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు





ములుగు జిల్లా /తాడ్వాయి, సెప్టెంబర్ 19 (నిత్యం నిఘా ప్రతినిధి): తాడ్వాయి మండల పరిధిలోని లింగాల గ్రామపంచాయతీలో వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని వినాయక విగ్రహాన్ని ప్రతిష్ఠించి నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం గ్రామ ప్రజల కోసం ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించి అనంతరం ఘనంగా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. సర్పంచ్ మొగుళ్లపల్లి రవీందర్–సరిత దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి గ్రామంలోని ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొని అనంతరం అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మొగుళ్లపల్లి రవీందర్ మాట్లాడుతూ ప్రజలంతా దైవభక్తితో మెలగాలని, తమ సంపాదనలో కొంత భాగాన్ని దైవ కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలకు వినియోగించడం సంతృప్తిని ఇస్తుందని అన్నారు. వినాయకుని కృపతో ఈ సంవత్సరం గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, పంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షించారు. ప్రజల జీవితాల్లో ఉన్న విఘ్నాలు తొలగిపోయి, ప్రతి ఒక్కరూ సుఖశాంతులతో జీవించాలని విఘ్నేశ్వరుడిని ప్రార్థించాలని ఆయన కోరారు. భగవంతుని కృపాకటాక్షాలు ఉంటే ఎలాంటి సమస్యలనైనా అధిగమించే శక్తి లభిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మొగుళ్లపల్లి రవీందర్–సరిత దంపతులతో పాటు గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

గణపతి నిమజ్జనాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి

- నిమజ్జన ఏర్పాట్లు పూర్తి..
- భారీ క్రేన్లు, గజ ఈతగాళ్లు, లైటింగ్, తాగునీటి వసతులు ఏర్పాటు



ఏటూరునాగారం, సెప్టెంబర్ 19 (నిత్యం నిఘా ప్రతినిధి): మండలంలో తొమ్మిది రోజులపాటు గణపతి నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించినట్లే నిమజ్జన కార్యక్రమాన్ని కూడా అదే భక్తి, ఉత్సాహంతో ప్రశాంతంగా నిర్వహించాలని స్థానిక సర్పంచ్ కాకులమర్రి శ్రీలత కోరారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గణపతి ఉత్సవాల కమిటీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ నిమజ్జన కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు ఉత్సాహంగా పాల్గొనాలని, గణనాథుల విగ్రహాలను రథాలపై ఒకదాని వెనుక ఒకటి క్రమపద్ధతిలో తరలించాలని సూచించారు.

ముళ్లకట్ట వద్ద ప్రత్యేక ఏర్పాట్లు

ముళ్లకట్ట వద్ద గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో భారీ క్రేన్లను ఏర్పాటు చేస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు. నిమజ్జనం సులభంగా, సురక్షితంగా జరిగేలా వివిధ శాఖల అధికారుల సమన్వయంతో ఏర్పాట్లు చేపడుతున్నామని పేర్కొన్నారు. నిమజ్జన ప్రాంతంలో గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచడంతో పాటు విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో లైటింగ్ ఏర్పాట్లు, తాగునీటి వసతి, భద్రతా చర్యలు చేపట్టినట్లు వివరించారు. నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా జరిగేలా ఉత్సవ కమిటీలు, ప్రజలు అధికారులకు సహకరించాలని సర్పంచ్ కోరారు. ఈ సమావేశంలో తహసీల్దార్ జగదీష్, సీఐ జి.డి. సూర్యప్రకాష్, ఎంపీడీవో శ్రీనివాస్, జిల్లా ఆత్మ కమిటీ చైర్మన్ రఘు, స్థానిక ఆత్మ కమిటీ చైర్మన్ అరుణ, ఫైర్ స్టేషన్ అధికారులు, గ్రామ పెద్దలు, వివిధ ఉత్సవ కమిటీల ప్రతినిధులు, అన్ని వర్గాల ప్రజలు పాల్గొన్నారు.

నిత్యం నిఘా
తెలుగు దినపత్రిక

రక్తదానానికి విశేష స్పందన.. 100 యూనిట్ల రక్తం సేకరణ!

- అడ్వకేట్స్ కాలనీలో ఘనంగా మహా రక్తదాన శిబిరం

హనుమకొండ, సెప్టెంబర్ 19 (నిత్యం నిఘా ప్రతినిధి): హనుమకొండ లోని అడ్వకేట్స్ కాలనీలో శనివారం మహా రక్తదాన శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు. రోటరీ క్లబ్ ఆఫ్ హనుమకొండ, శ్రీ గజానన మండలి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరానికి స్థానిక ప్రజలు, యువత నుంచి విశేష స్పందన లభించింది. రక్తదానం చేసేందుకు యువత, స్థానికులు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా తరలివ చ్చారు. మధ్యాహ్నం సమయానికే సుమారు 100 యూనిట్ల రక్తాన్ని సేకరించినట్లు రోటరీ క్లబ్ అధ్యక్షుడు వంగ రాజీ రెడ్డి తెలిపారు.


రక్తదానం చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

అత్యవసర వైద్య సేవలకు రక్తం

ఈ సందర్భంగా వంగ రాజీ రెడ్డి మాట్లాడుతూ రక్తదాన శిబిరం సాయంత్రం 4 గంటల వరకు కొనసాగుతుందని తెలిపారు. శిబిరంలో సేకరించిన రక్తాన్ని అత్యవసర వైద్య సేవల కోసం, పేద రోగుల ప్రాణ రక్షణకు ఉపయోగించేలా ఎంజీఎం ప్రభుత్వ ఆసుపత్రికి అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రాణాపాయ పరి స్థితుల్లో ఉన్నవారిని కాపాడేందుకు రక్తదానం ఎంతో కీలకమని, ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి

గిరిజన గ్రామాల విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ

- **350 మంది విద్యార్థులకు బ్యాగులు, నోట్‌బుక్స్, పలకలు అందజేత**

ములుగు జిల్లా /వాజేడు, సెప్టెంబర్ 19 (నిత్యం నిఘా ప్రతినిధి): వాజేడు మండల పరిధిలోని గిరిజన గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు విద్యా సామగ్రిని పంపిణీ చేశారు. ఎజ్జల పల్లి, కొత్తూరు, ముత్తారం, పూసూరు, జగన్నాధపురం, మోట్లగూడెం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న సుమారు 350 మంది విద్యా ర్థులకు బ్యాగులు, నోట్‌బుక్స్, పలకలను జగన్నాధపురం పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు చేతుల మీదుగా అందజే శారు. ఈ సందర్భంగా ఎంఈఓ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పల్లె ప్రాంతాల్లోని పేద విద్యార్థులకు అండగా నిలుస్తూ ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న గ్రేస్ సర్వీస్ సొసైటీ వ్యవస్థాపకులు బిషప్ మారినేని జాకబ్‌ను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. విద్యా



ర్థులకు అవసరమైన విద్యా సామగ్రిని అందించడం ద్వారా వారి చదువుకు ప్రోత్సాహం కల్పిస్తున్న సంస్థ ప్రతినిధులను తల్లిదండ్రులు అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రేస్ సర్వీస్ సొసైటీ ప్రతినిధులు మురళీకృష్ణ రెడ్డి, కల ప్రసాద్, ముర్రం రాజేష్, కంతి ముత్తయ్య, లక్ష్మణరావు, ఆదిశివ, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు తదిత రులు పాల్గొన్నారు.

ఆపదలో ఆపన్నహస్తం.. రూ.5 లక్షల LOC చెక్కులతో భరోసా

- వైద్య ఖర్చులతో ఇబ్బందులు పడుతున్న రెండు కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

హనుమకొండ/ఐనవోలు, సెప్టెంబర్ 19 (నిత్యం నిఘా ప్రతినిధి): వైద్య చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న రెండు కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి (CMRF) ద్వారా మంజూరైన రూ.5 లక్షల విలువైన ఎల్ఓసీ చెక్కులను వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అందజేశారు. హైదరాబాద్‌లోని తన నివాసంలో నిర్వహించిన కార్యక్రమంలో ఐనవోలు మండలం కక్కిరాలపల్లి గ్రామానికి చెందిన తంజీలకు రూ.2.50 లక్షలు, హసన్‌పర్తి మండలం మడిపల్లి గ్రామానికి చెందిన బండి మంజులకు రూ.2.50 లక్షల విలువైన ఎల్ఓసీ చెక్కులను ఎమ్మెల్యే అందించారు. ఈ సందర్భంగా కేఆర్ నాగరాజు మాట్లాడుతూ అనారోగ్యంతో బాధ పడుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు వైద్య చికిత్స ఖర్చులు భారంగా మారకుండా ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం అందుతున్నట్లు తెలిపారు. అత్యవ





సర సమయంలో అందే ఈ సాయం బాధిత కుటుంబాలకు కొంతమేర ఆర్థిక ఊరటని స్తుందని పేర్కొన్నారు. "ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు, అవసరమైన సహాయం అందేలా నా వంతు కృషి చేస్తాను" అని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తెలిపారు. కార్యక్రమంలో చిర్ర విజయ్, శ్రీరాములు, తిరుపతి, మహేందర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛతా హి సేవా పోటీల్లో మనోశ్రీకి ప్రథమ బహుమతి

- ప్రసంగ పోటీలో మొదటి స్థానం.. వ్యాసరచనలో మూడో బహుమతి

ములుగు జిల్లా /వాజేడు, సెప్టెంబర్ 19 (నిత్యం నిఘా ప్రతినిధి): ములుగు జిల్లా వాజేడు మండలం పేరూరు గ్రామపంచా యతీ ఆధ్వర్యంలో నిర్వహించిన 'స్వచ్ఛతా హి సేవా–2026' కార్యక్ర మంలో భాగంగా నిర్వహించిన పోటీల్లో రాంపురం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థిని జి. మనోశ్రీ ప్రతిభ కనబరి చింది. పాఠశాల విద్యార్థుల్లో పారిశుద్ధ్యం, చెత్త నిర్వహణ, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించేందుకు సెప్టెంబర్ 18న పేరూరులోని AWSలో ప్రసంగం, వ్యాసరచన పోటీలను నిర్వ హించారు. ఈ పోటీల్లో MPPS రాంపురం పాఠశాలలో 5వ తరగతి చదు వుతున్న జి. మనోశ్రీ ప్రసంగ పోటీలో ప్రథమ బహుమతి, వ్యాసరచన పోటీలో తృతీయ బహుమతి సాధించింది. ఈ సందర్భంగా మనోశ్రీ సాధించిన ప్రతిభను పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.



శనివారం MPPS రాంపురం పాఠశా లలో నిర్వహించిన కార్యక్రమంలో పేరూరు గ్రామపంచాయతీ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, పాఠశాల ప్రధా నోపాధ్యాయులు షేక్ సిరాజుద్దీన్, ఉపా ధ్యాయురాలు రజిత చేతుల మీదుగా మనోశ్రీకి బహుమతులను నగదు రూపంలో అందజేశారు. విద్యార్థులు చదువుతో పాటు సామాజిక, పర్యావరణ అంశాలపై అవగాహన పెంపొందించుకో వాలని ఈ సందర్భంగా ఉపాధ్యాయులు సూచించారు. మనోశ్రీ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిం చారు.

ప్రపంచ పర్యాటక దినోత్సవానికి పటిష్ట కార్యాచరణ

- **ఈ నెల 24 నుంచి 27 వరకు వివిధ కార్యక్రమాలు**
- **చారిత్రక ప్రాంతాల్లో పారిశుద్ధ్యం, మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి: కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి**



హనుమకొండ, సెప్టెంబర్ 19 (నిత్యం నిఘా ప్రతినిధి): ఈ నెల 27న ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలో వివిధ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించేందుకు పటిష్ట కార్యాచరణ సిద్ధం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి అధికారులను ఆదేశించారు. కార్యక్రమాల ఏర్పాట్లు, నిర్వహణపై శనివారం జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో పర్యాటక, విద్యా, పురావస్తు, అటవీ తదితర శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని చారిత్రక ఆలయాలు, పర్యాటక ప్రాంతాల్లో పారిశుద్ధ్య నిర్వహ ణతో పాటు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు సంబంధిత శాఖలు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. యువ టూరిజం క్లబ్‌లలో నమోదైన విద్యా ర్థులకు పర్యాటక, వారసత్వ సంపదపై మండల, జిల్లా స్థాయిలో వ్యాసరచన, చిత్రలేఖనం, వక్తృత్వ పోటీలు నిర్వహించాలని జిల్లా విద్యాశాఖ అధికారులను ఆదేశించారు.

24న యోగా.. 25న హెరిటేజ్ వాక్

ప్రపంచ పర్యాటక దినోత్సవ కార్యక్రమాల్లో భాగంగా ఈ నెల 24న ఉదయం 6 గంటలకు హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో యోగా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. 25న హనుమకొండలోని పద్మాక్షి జైన దేవాలయం, సిద్ధేశ్వరాలయం వద్ద పర్యాటక శాఖ ఆధ్వర్యంలో హెరిటేజ్ వాక్ నిర్వహించాలని సూచించారు. ఇందులో యువ టూరిజం క్లబ్ విద్యార్థులు, యువత, అధికారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా చర్యలు చేపట్టాలని తెలిపారు.

26న చారిత్రక ప్రాంతాల సందర్శన

ఈ నెల 26న ఉదయం 7 గంటలకు 'తెలంగాణ దర్శిని' కార్యక్రమంలో భాగంగా యువ టూరిజం క్లబ్ విద్యార్థులను జిల్లాలోని చారిత్రక, పర్యాటక ప్రదేశాలకు తీసుకెళ్లేందుకు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. 27న ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్క రించుకుని సాంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించేందుకు పర్యాటక శాఖ అవ సరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. జిల్లాలోని పర్యాటక ప్రదేశాల ప్రాధాన్య తను విద్యార్థులు, యువతకు వివరించేలా కార్యక్రమాలను రూపొందించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా పర్యాటక శాఖ అధికారి శివాజీ ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని చేపట్టనున్న ముందస్తు కార్యక్రమాల వివరాలను కలెక్టర్‌కు వివరించారు. సమన్వయ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్.రవి, జిల్లా అటవీ శాఖ అధికారి ముకుందరెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి గిరిరాజ్ గౌడ్, హనుమకొండ ఏసీపీ నరసింహారావు, అదనపు డీఆర్డీఏ అధికారి వెంకటేశ్వర్లు, జీడబ్ల్యూఎంసీ సీఎంహెచ్ఓ డాక్టర్ రాజారెడ్డి, నీటిపారుదల శాఖ ఈఈ మంగీలాల్, డీఐఈఓ గోపాల్, కేంద్ర పురావస్తు శాఖ అధికారి అజిత్ కుమార్, ఎన్ఎస్ఎస్ అధికారి శ్రీనివాస్‌రావు తదిత రులు పాల్గొన్నారు.

గణపతి నిమజ్జనం వేళ అప్రమత్తం





వరంగల్/వర్ధన్నపేట, సెప్టెంబర్ 19 (నిత్యం నిఘా ప్రతినిధి): వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలో గణపతి నిమజ్జన కార్యక్రమం నేపథ్యంలో పోలీసు అధికారులు అప్రమత్తమ య్యారు. నిమజ్జనం నిర్వహించనున్న కోనారెడ్డి చెరువు ప్రాంతాన్ని డీసీపీ రాజమ హేంద్ర నాయక్ శనివారం ఆకస్మికంగా పరిశీలించారు. నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకో వాలని పోలీసు అధికారులను ఆదేశించారు. చెరువు పరిసరాల్లో నిమజ్జన ఏర్పాట్లు, భద్రతా పరిస్థితులు, వాహనాల రాకపోకలు, భక్తుల రద్దీ తదితర అంశాలను డీసీపీ పరిశీలించారు. నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, ప్రమాదాలకు అవకాశం లేకుండా అవసరమైన భద్రతా చర్యలను పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. భక్తుల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ పోలీసులు విధులు నిర్వ హించాలని డీసీపీ రాజమహేంద్ర నాయక్ సూచించారు. నిమజ్జన సమయంలో భక్తులు పోలీసుల సూచనలు, భద్రతా నిబంధనలు పాటించాలని కోరారు. చెరువు పరిసరాల్లో నిరంతరం అప్రమత్తంగా ఉంటూ ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు అవకాశం లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో వర్ధన్నపేట మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి, సీఐ సంజీవ రావు, ఎస్సై సాయిబాబా తదితర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

నిత్యం నిఘా
తెలుగు దినపత్రిక

పట్టభద్రుల ఓటరు జాబితా పునఃసిద్ధీకరణకు షెడ్యూల్

- అర్హులైన పట్టభద్రులు ఫారం–18లో దరఖాస్తు చేసుకోవాలి
- గతంలో ఓటు హక్కు ఉన్నవారు కూడా కొత్తగా నమోదు చేసుకోవాల్సిందే: కలెక్టర్ హేమంత్ సహదేవరావు



ములుగు జిల్లా , సెప్టెంబర్ 19 (నిత్యం నిఘా ప్రతినిధి): తెలంగాణ శాసన మండలి పట్టభద్రుల నియోజకవర్గం ఓటరు జాబితా పునఃసిద్ధీకరణకు ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చేపట్టనున్న ఈ ప్రక్రియలో అర్హత కలిగిన పట్టభద్రులు ఫారం–18 ద్వారా తమ పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బోర్డుడే హేమంత్ సహదేవరావు తెలిపారు. 2026 నవంబర్ 1 నాటికి పట్టభద్రులై కనీసం మూడు సంవత్సరాలు పూర్తయిన వారు ఈ ఓటరు జాబితాలో నమోదుకు అర్హులని కలెక్టర్ పేర్కొన్నారు. అర్హులైన పట్టభద్రులు నిర్ణీత గడువులోగా ఫారం–18 సమర్పించాలని సూచించారు.

గతంలో ఓటు ఉన్నా.. మళ్లీ నమోదు తప్పనిసరి

సాధారణ శాసనసభ, సార్వత్రిక ఎన్నికల ఓటరు జాబితాల మాదిరిగా పట్టభద్రుల నియోజకవర్గం ఓటరు జాబితా శాశ్వతంగా కొనసాగదని కలెక్టర్ తెలిపారు. ప్రతి ఎన్నికకు ముందు గత ఓటరు జాబితా రద్దవుతుందని, గతంలో ఓటు హక్కు కలిగి ఉన్న పట్టభద్రులు కూడా తప్పనిసరిగా కొత్తగా ఫారం–18 ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. అర్హత కలిగిన పట్టభద్రులు తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారి అధికారిక వెబ్‌సైట్ ceotelangana.nic.in ద్వారా కూడా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

షెడ్యూల్ ఇలా..

★ ప్రజా నోటీసు జారీ – సెప్టెంబర్ 28, 2026
★ వార్తాపత్రికల్లో మొదటి పునఃప్రచురణ – అక్టోబర్ 15, 2026
★ వార్తాపత్రికల్లో రెండో పునఃప్రచురణ – అక్టోబర్ 25, 2026
★ ఫారం–18 దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ – నవంబర్ 6, 2026
★ ముసాయిదా ఓటరు జాబితాల ముద్రణ పూర్తి – నవంబర్ 20, 2026
★ ముసాయిదా ఓటరు జాబితాల ప్రచురణ – నవంబర్ 25, 2026
★ క్లెయిమ్‌లు, అభ్యంతరాల స్వీకరణ – నవంబర్ 25 నుంచి డిసెంబర్ 10, 2026 వరకు
★ క్లెయిమ్‌లు, అభ్యంతరాల పరిష్కారం – డిసెంబర్ 25, 2026
★ తుది ఓటరు జాబితా ప్రచురణ – డిసెంబర్ 30, 2026

అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని నిర్ణీత గడువులోగా ఫారం–18 సమర్పించాలని కలెక్టర్ కోరారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన విధానాలు, మార్గదర్శకాలను పాటిస్తూ దరఖాస్తులు సమర్పించాలని సూచించారు.

ప్లాస్టిక్ వద్దు.. పేపర్ కవర్లే ముద్దు

- ఆదర్శ్ హైస్కూల్‌లో మార్కెట్ డే.. పర్యావరణ పరిరక్షణపై విద్యార్థుల అవగాహన
- ప్లాస్టిక్ కవర్లకు బదులుగా పేపర్, పునర్వినియోగ సంచులు వాడాలని సూచన



హన్మకొండ,సెప్టెంబర్19(నిత్యం నిఘా ప్రతినిధి):
హన్మకొండ ఎక్సైజ్ కాలనీలోని ఆదర్శ్ హైస్కూల్‌లో శనివారం మార్కెట్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రాథమిక పాఠశాల విద్యార్థులను సమీపంలోని మార్కెట్‌కు తీసుకెళ్లి ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే నష్టాలు, పర్యావరణంపై దాని ప్రభావాన్ని వివరించారు. మార్కెట్‌లో వస్తువులు కొనుగోలు చేసే సమయంలో ప్లాస్టిక్ కవర్లను తిరస్కరించి, వాటి స్థానంలో పేపర్ కవర్లు, పునర్వినియోగ సంచులను ఉపయోగించాలని విద్యార్థులు ప్రజలకు సూచించారు. చేతుల్లో పేపర్ కవర్లను ప్రదర్శిస్తూ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలంటూ నినాదాలు చేశారు. ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల భూమి, నీరు, జంతువులు, మనుషులపై ప్రతికూల ప్రభావాలు ఏర్పడతాయని విద్యార్థులకు వివరించారు. చిన్న వయసు నుంచే పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. మార్కెట్ డే ద్వారా విద్యార్థులకు పుస్తక జ్ఞానంతోపాటు సామాజిక బాధ్యత, పర్యావరణ పరిరక్షణపై ప్రత్యక్ష అవగాహన కలిగిందని పాఠశాల నిర్వాహకులు తెలిపారు.కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు శ్రీపాల్‌రెడ్డి, శివ నాగేశ్వర్‌రావు, నర్సింహారావు, ప్రిన్సిపాల్ ప్రసున్న, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

హనుమకొండలో 'ఛాత్రోం కీ గూంజ్' ప్రత్యక్ష ప్రసారం

- డీసీసీ కార్యాలయంలో విద్యార్థులు, యువజన నాయకులతో కలిసి వీక్షించిన కాంగ్రెస్ నేతలు
- విద్యా, ఉద్యోగ సమస్యలపై యువత గళం వినిపించాలి
- ఇనగాల వెంకట్రామ్‌రెడ్డి



హనుమకొండ, సెప్టెంబర్ 19 (నిత్యం నిఘా ప్రతినిధి):కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో ఇండోర్‌లో నిర్వహించిన 'ఛాత్రోం కీ గూంజ్' కార్యక్రమాన్ని హనుమకొండలోని జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామ్‌రెడ్డి సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి శాసనమండలి సభ్యుడు బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి, వరంగల్ డీసీసీ అధ్యక్షుడు అయ్యూబ్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, డీసీసీ ప్రధాన కార్యదర్శి, కార్యక్రమాల అమలు కమిటీ కన్వీనర్ మారంరెడ్డి కౌటిల్‌రెడ్డి, కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తాటం ఝాన్సీరాణి రవీందర్, రాష్ట్ర ఎస్సీ విభాగం వైస్ చైర్మన్ గోవిందు శ్వేత, హనుమకొండ జిల్లా ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు వేణుచారి, అలువాల కార్తీక్‌తో పాటు పలువురు నాయకులు, విద్యార్థి, యువజన విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇనగాల వెంకట్రామ్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు, యువత ఎదుర్కొంటున్న విద్యా, ఉద్యోగ సమస్యలపై చర్చించాల్సిన అవసరం ఉందన్నారు. పరీక్షల నిర్వహణలో ఇబ్బందులు, ప్రశ్నపత్రాల లీకేజీలు, అధిక విద్యా ఫీజులు, ఉద్యోగ నియామకాల్లో జాప్యం వంటి అంశాలు యువత భవిష్యత్తుపై ప్రభావం చూపుతున్నాయని ఆయన పేర్కొన్నారు. విద్యార్థుల సమస్యలను తెలుసుకుని వాటిపై చర్చించేందుకు 'ఛాత్రోం కీ గూంజ్' వేదికను ఏర్పాటు చేసినట్లు రాహుల్ గాంధీ పేర్కొన్నారని ఇనగాల తెలిపారు. విద్యా వ్యవస్థలో సంస్కరణలు, పేద విద్యార్థులకు ఉన్నత విద్యావకాశాలు, సకాలంలో ఉద్యోగ నియామకాలు వంటి అంశాలపై కాంగ్రెస్ పార్టీ తన కార్యక్రమాలను కొనసాగిస్తుందని ఆయన అన్నారు.విద్యార్థులు, యువత తమ సమస్యలపై అవగాహన పెంచుకుని ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలని ఇనగాల వెంకట్రామ్‌రెడ్డి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు, మండల, డివిజన్ అధ్యక్షులు, రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, మహిళా కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వినాయక నిమజ్జనం వేళ ట్రైసిటీలో ట్రాఫిక్ ఆంక్షలు

- 23 నుంచి 25 వరకు ఆంక్షలు.. భారీ వాహనాలకు దారి మళ్లింపు
- నిమజ్జన మార్గాల్లో వాహనాల నిలిపివేతపై నిషేధం
- పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత



వరంగల్, సెప్టెంబర్ 19 (నిత్యం నిఘా ప్రతినిధి): వినాయక నిమజ్జనాన్ని పురస్కరించుకుని వరంగల్, హనుమకొండ, కాజీపేట ట్రైసిటీ పరిధిలో ఈ నెల 23వ తేదీ ఉదయం 10 గంటల నుంచి 25వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో ఉంటాయని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత, ఐపీఎస్ తెలిపారు. నిమజ్జన శోభాయాత్ర సందర్భంగా ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా భారీ వాహనాలను దారి మళ్లించడంతో పాటు నగరంలో వివిధ ప్రాంతాల్లో వాహనాల రాకపోకలపై నియంత్రణ ఉంటుందని వెల్లడించారు.

భారీ వాహనాలకు దారి మళ్లింపు

ములుగు, భూపాలపల్లి వైపు నుంచి హైదరాబాద్ వెళ్లే భారీ వాహనాలు ఆరేపల్లి వద్ద ఔటర్ రింగ్ రోడ్డుపైకి వెళ్లాలని సూచించారు. భూపాలపల్లి–పరకాల నుంచి ఖమ్మం వైపు వెళ్లే వాహనాలు ఆరేపల్లి నుంచి ఔటర్ రింగ్ రోడ్డు మీదుగా కరుణాపురం, వెంకటాపూర్, ఐనవోలు, పున్నేలు క్రాస్‌రోడ్ మీదుగా ఖమ్మం రోడ్డుకు చేరుకోవాలని తెలిపారు. భూపాలపల్లి–పరకాల నుంచి నర్సంపేట వైపు వెళ్లే భారీ వాహనాలు కొత్తపేట, రెడ్డిపాలెం, జాన్పరాలు, గొర్రెకుంట మీదుగా వెళ్లాలని సూచించారు. కరీంనగర్ నుంచి ఖమ్మం వెళ్లే భారీ వాహనాలు చింతగట్టు వద్ద ఔటర్ రింగ్ రోడ్డుపైకి చేరుకుని యూటర్న్ తీసుకుని కరుణాపురం, వెంకటాపూర్, ఐనవోలు, పున్నేలు క్రాస్‌రోడ్ మీదుగా ఖమ్మం రోడ్డుకు వెళ్లాలని తెలిపారు. ఖమ్మం నుంచి కరీంనగర్, హైదరాబాద్ వైపు వెళ్లే భారీ వాహనాలు పున్నేలు క్రాస్‌రోడ్, ఐనవోలు ఆర్చ్, వెంకటాపూర్, కరుణాపురం మీదుగా వెళ్లాలి. హైదరాబాద్ నుంచి ఖమ్మం వెళ్లే భారీ వాహనాలు కూడా కరుణాపురం, వెంకటాపూర్, ఐనవోలు, పున్నేలు క్రాస్‌రోడ్ మార్గాన్ని వినియోగించాలని సూచించారు. నిమజ్జన సమయంలో నగరంలోకి భారీ వాహనాలను అనుమతించబోమని, నగర పరిధికి వెలుపలే వాటిని నిలిపివేయాలని పోలీసులు స్పష్టం చేశారు. హైదరాబాద్ నుంచి నర్సంపేట వైపు వెళ్లే భారీ వాహనాలు కరుణాపురం నుంచి ఔటర్ రింగ్ రోడ్డు మీదుగా ఆరేపల్లి, ఆత్మకూరు, కటాక్షపూర్, మల్లంపల్లి మార్గంలో వెళ్లాలని సూచించారు. నర్సంపేట నుంచి వరంగల్, హైదరాబాద్ వైపు వెళ్లే భారీ వాహనాలు మల్లంపల్లి, కటాక్షపూర్, ఆత్మకూరు, ఆరేపల్లి మీదుగా ఔటర్ రింగ్ రోడ్డును చేరుకోవాలని తెలిపారు.

బస్సులు, కార్లకు ప్రత్యామ్నాయ మార్గాలు

ములుగు, పరకాల వైపు నుంచి వచ్చే బస్సులు పెద్దమ్మగడ్డ, కాకతీయ విశ్వవిద్యాలయం, సీవీపీ అంబేద్కర్ సెంటర్, ఏషియన్ శ్రీదేవి మాల్ మీదుగా బస్టాండ్‌కు చేరుకోవాలని సూచించారు. హనుమకొండ బస్టాండ్ నుంచి ములుగు, కరీంనగర్ వైపు వెళ్లే బస్సులు ఏషియన్ శ్రీదేవి మాల్, అంబేద్కర్ సెంటర్, సీవీపీ, కేయూసీ జంక్షన్ మీదుగా వెళ్లాలి. హనుమకొండ బస్టాండ్ నుంచి నర్సంపేట, కొత్తగూడెం, భద్రాచలం, తొర్రూరు, ఖమ్మం వైపు వెళ్లే బస్సులు బాలసముద్రం, అదాలత్, హంటర్‌రోడ్ మీదుగా వెళ్లాలని సూచించారు. వరంగల్ బస్టాండ్ నుంచి హనుమకొండ వైపు వెళ్లే బస్సులు చింతల్ బ్రిడ్జి, రంగశాయిపేట, నాయుడు పెట్రోల్ పంప్ సెంటర్, ఉర్సుగుట్ట, అదాలత్, బాలసముద్రం మార్గంలో హనుమకొండకు చేరుకోవాలని తెలిపారు. కాజీపేట నుంచి వరంగల్ వైపు వెళ్లే కార్లు, ఇతర చిన్న వాహనాలు ఫాతిమా జంక్షన్, వడ్డేపల్లి చర్చి, కేయూసీ జంక్షన్, పెద్దమ్మగడ్డ, ములుగు రోడ్డు, ఎంజీఎం, జెమిని, పోతన జంక్షన్, అండర్ బ్రిడ్జి, హెడ్ పోస్టాఫీస్, వరంగల్ బస్టాండ్, వెంకట్రామ్ సర్కిల్ మీదుగా వెళ్లాలి. వరంగల్ నుంచి కాజీపేట వైపు వెళ్లే చిన్న వాహనాలు వెంకట్రామ్ సర్కిల్, వరంగల్ బస్టాండ్, హెడ్ పోస్టాఫీస్, అండర్ బ్రిడ్జి, పోతన జంక్షన్, జెమిని, ఎంజీఎం, ములుగు రోడ్డు, పెద్దమ్మగడ్డ, కేయూసీ జంక్షన్, వడ్డేపల్లి చర్చి, ఫాతిమా జంక్షన్ మార్గాన్ని వినియోగించాలని పోలీసులు సూచించారు.

నిమజ్జన వాహనాలకు ప్రత్యేక మార్గాలు

సిద్ధేశ్వర గుండంలో నిమజ్జనం అనంతరం విగ్రహాల వాహనాలు శాయంపేట వైపు వెళ్లే రహదారి ద్వారా తిరిగి వెళ్లాలని సూచించారు. శాయంపేట వైపు నుంచి వచ్చే వినాయక విగ్రహాల వాహనాలు హంటర్‌రోడ్, అదాలత్, హనుమకొండ చౌరస్తా మీదుగా ప్రయాణించాలని తెలిపారు. ఎక్సైజ్ కాలనీ, రెవెన్యూ కాలనీ, వడ్డేపల్లి ప్రాంతాల నుంచి వచ్చే వినాయక విగ్రహాలను బంధం చెరువులోనే నిమజ్జనం చేయాలని సూచించారు. చిన్న వడ్డేపల్లి చెరువులో నిమజ్జనం చేసిన వాహనాలు ఎనుమాముల రోడ్డు నుంచి నర్సంపేట రోడ్డు వైపు వెళ్లాలని తెలిపారు. నిమజ్జన శోభాయాత్ర సాగే మార్గాల్లో, నిమజ్జనం జరిగే ప్రాంతాల్లో వాహనాలను నిలిపివేయరాదని పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత స్పష్టం చేశారు. ట్రాఫిక్ నియంత్రణలో ప్రజలు, వాహనదారులు పోలీసులకు సహకరించాలని కోరారు.

Printed, Published and Owned by Bura Nagesh Goud, on behalf of Amulya Publications & Printers Graphics, Editor - Bura Nagesh Goud, is responsible for news selection under PRB act prgi.gov.in RNI. TGTEL/25/A1665, # 5-11-1014/A, Naim Nagar, Hanamkonda, Warangal, Telangana, India - 506009, Cell : 9441974025, 9440170543 Email:nityamnigha.acs@gmail.com